ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -64 పేజీలు - 08 వెల - 06/-
సోమవారం16 జూన్ 2025

# పొగాకు రైతులను ఆదుకోండి

**సీఎం చంద్రబాబుతో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ భేటీ**

**పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గించాలని కోరిక**

**ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ జీఎస్టీపైనా చర్చ**

**రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం**

## హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్లపై కేంద్రమంత్రికి చంద్రబాబు వినతి



**అమరావతి జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖామంత్రి పియూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలకమైన అంశాలపై ఇరువురు నేతలు కూలంకషంగా చర్చించారు. రాష్ట్ర రైతులు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా, హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోళ్ల అంశంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పొగాకు ధరలు గణనీయంగా పడిపోయిన నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే సుమారు రూ.300 కోట్ల వ్యయంతో 20 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు ఆయన కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రక్రియ కోసం బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు పొగాకు కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. మిగతాది 2లో...



# సైప్రస్‌కు చేరిన మోడీ

**ఉగ్రవాదంపై పోరులో చేయూత -పరస్పర సహకారం దిశలో పర్యటన**

**సాదర స్వాగతం పలికిన ప్రెసిడెంట్ -రెండు రోజుల పర్యటన**

**- తరువాతి దశలో కెనడా జి 7 సదస్సుకు హాజరు**

**నికోసియా : జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం సైప్రస్ చేరుకున్నారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ముందుగా ఆయన ఇక్కడికి చేరారు. ఆపరేషన్ సిందూర్ తరువాత ప్రధాని మోడీ విదేశీ పర్యటన చేపట్టడం ఇదే మొదటిసారి. రెండు దశాబ్ధాలలో భారత ప్రధాని ఒక్కరు ఈ మధ్యధరా దేశానికి రావడం ఇదే తొలిసారి. సైప్రస్ పర్యటనలో భాగంగా ముందుగా ప్రధాని మోడీ దేశాధ్యక్షులు నికోస్ క్రిస్టోడైలిడెస్‌తో చర్చలు జరుపుతారని భారత అధికార వర్గాలు తెలిపాయి. ఉభయదేశాల ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతకు ఈ పర్యటన చేపట్టారు. 15, 16 తేదీలలో రెండు రోజుల పర్యటనకు సైప్రస్ వచ్చిన మోడీకి దేశాధినేత క్రిస్టోడౌలిడెస్ ఘన స్వాగతం పలికారు.

మిగతాది 2లో...

## నిర్ధేశించిన గడువులోగా భూ సమస్యల పరిష్కారం..




**పదేళ్లలో పడ్డ గోసను రెవెన్యూ సదస్సుల్లో ఆవేదనతో రైతులు చెప్పుకుంటున్నారు..**

**7,578 రెవెన్యూ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు స్వీకరణ..**

**ఐదు నక్షా గ్రామాల్లో శరవేగంగా భూ సర్వే..**

**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా
# ఆధునిక విద్యాబోధన

**సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో స్వచ్ఛంద సంస్థల ఒప్పందాలు**

హైదరాబాద్ **జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతికతో కూడిన ఆధునిక విద్యాబోధనను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. దానిలో భాగంగా ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో విద్యారంగంలో స్వచ్ఛందంగా విశేష సేవలు అందిస్తున్న సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన

మిగతాది 2లో...



## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**తల్లికి వందనంతో వెల్లివిరిసిన ఆనందం**

**త్వరలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం**

**మంత్రి సుభాష్**



రామచంద్రపురం **జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకం అమలుతో తల్లుల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తుందని, ప్రభుత్వానికి తల్లులు వందనం చేస్తున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం బులుసు కల్యాణమండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. చదువుకు మించి ఆయుధం లేదని, చదువుతో ప్రపంచాన్ని మార్చవచ్చన్నారు. మిగతా 2లో...

## జనగణనపై నేడు నోటిఫికేషన్

**ఏర్పాట్లపై అమిత్ షా సమీక్ష**



**న్యూఢిల్లీ జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్): :** దేశంలో జరిగే జనాభా లెక్కల ప్రక్రియ సంబంధిత నోటిఫికేషన్ సోమవారం (నేడు) వెలువడనుంది. ఈ విషయాన్ని అధికారిక ప్రకటనలో తెలిపారు. కాగా జనగణన ప్రక్రియ ఏర్పాట్లను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం సమీక్షించారు. అత్యంత విస్తృత స్థాయిలో జరగాల్సి ఉన్న 16వ సెన్సస్ ప్రక్రియకు ఈసారి కులాల వారి జనగణన కూడా తోడు కానుంది. మిగతా 2లో...

## పథకంలో చేరితే నెలకు
# రూ.3 వేల పింఛన్

**రైతులకూ ఉంది పింఛన్ - కర్షకుల భవితకు కేంద్రం భరోసా**

**ప్రధానమంత్రి కిసాన్ మన్‌ధన్ యోజన ద్వారా వారికి జీవితకాల పింఛన్**




## మూడో రోజూ ఇరాన్- ఇజ్రాయెల్ దేశాల మధ్య
# భీకర దాడులు



ఇరాన్- ఇజ్రాయెల్ దేశాల మధ్య మొదలైన యుద్ధం నేటికి మూడో రోజుకి చేరింది. ఈ దాడులు ఇరు దేశాల మధ్య దశాబ్దాలలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి. అంతేకాదు, ఇవి.. రెండు దేశాల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న శత్రుత్వాన్ని బహిరంగ యుద్ధంగా మార్చాయి. ఇరాన్-ఇజ్రాయెల్ శత్రుత్వం 1979 ఇరాన్ ఇస్లామిక్ విప్లవం నుంచి మొదలైంది. అప్పటి నుంచీ ఇరాన్.. ఇజ్రాయెల్‌ను శత్రుదేశంగా పరిగణిస్తూ వస్తోంది. హమాస్, హెజ్బొల్లా, ఇంకా.. హౌతీల వంటి ఇజ్రాయెల్ వ్యతిరేక సమూహాలకు మద్దతు ఇస్తూ వస్తోంది. ఇక, ఇజ్రాయెల్ మాత్రం ఇరాన్ అణు కార్యక్రమాన్ని తన ఉనికికి ముప్పుగా భావిస్తోంది. మిగతాది 2లో...

(మొదటి పేజి తరువాయి)

# పొగాకు రైతులను ఆదుకోండి

రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న ఈ రూ.300 కోట్లలో, టొబాకో బోర్డు ద్వారా రూ.150 కోట్లను భరించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. అంతేకాకుండా, పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి కీలక ప్రక్రియలను టొబాకో బోర్డు ద్వారా సమర్థవంతంగా నియంత్రించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాలకు అవసరమైన సవరణలు చేయాలని కూడా ఆయన పీయూష్ గోయల్‌ను అభ్యర్థించారు.పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించే ప్రతిపాదనను పునఃపరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రిని కోరారు. ఈ సుంకం తగ్గింపు నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర లభించక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్' లక్ష్యాల సాధనకు కూడా ఈ నిర్ణయం ప్రతికూలంగా పరిణమిస్తుందని సీఎం గుర్తుచేశారు.ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాల సమస్యను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరిపి, సుంకాల భారాన్ని తగ్గించేలా చూడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సీఫుడ్‌పై అమెరికా విధించిన 27 శాతం సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 8 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆక్వా రైతులపై పడుతున్న ఈ అదనపు భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, మామిడి గుజ్జు (మ్యాంగో పల్ప్) పై ప్రస్తుతం ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి పియూష్ గోయల్‌ను కోరారు. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా గోయల్‌కు తెలియజేశారు. రాష్ట్ర రైతాంగం, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# సైప్రస్‌కు చేరిన మోడీ

ఆపరేషన్ సింధూర్ తరువాత ప్రధాని మోడీ ఇక్కడికి రావడంతో ఇరువురు నేతల మధ్య ప్రధానంగా ఉగ్రవాద వ్యతిరేక చర్యలపైనే చర్చలు .ఉంటాయని భావిస్తున్నారు. టర్కీ మరికొన్ని దేశాలు పాక్‌తో వంతపాడుతూ భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ప్రధాని మోడీ సైప్రస్ నేతకు తెలియచేయనున్నారు. ఉగ్రవాదంపై పోరులో ఇరు దేశాల పరస్పర సహకారం అత్యవసరం అని మోడీ అభిప్రాయపడ్డారు.ఇక్కడ రెండు రోజుల పర్యటన తరువాతి కెనడా , క్రొయోషియోలలో కలిపి మోడీ మొత్తం ఐదు రోజుల విదేశీ పర్యటన సాగిస్తారు. తన సైప్రస్ పర్యటన గురించి ప్రధాని మోడీ ఎక్స్ సామాజిక మాధ్యమంలో తెలియచేసుకున్నారు.
తనకు సాదర స్వాగతం పలికినందుకు ఇక్కడి ప్రెసిడెంట్‌కు తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని స్పందించారు. వ్యాపార వాణిజ్య రంగాలు, సాంకేతిక విషయాలు, పెట్టుబడుల గురించి ప్రధానంగా చర్చలు ఉంటాయన్నారు. సైప్రస్ తరువాత ప్రధాని మోడీ ఈ నెల 17, 18 తేదీలలో కెనడా, క్రోయోషియాలకు వెళ్లుతారు. కెనడా పర్యటన అత్యంత కీలకం. సైప్రస్ భారత్‌కు మధ్యధరా ప్రాంతంలో అత్యంత సన్నిహిత దేశం అని, ఇయూ లో కూడా కీలకభాగస్వామ్యం అని ప్రధాని ఇక్కడికి రావడానికి ముందు ఢిల్లీలో స్పందించారు. వ్యాపార వాణిజ్య, పర్యాటక, పెట్టుబడులు, భద్రతా ఇతర కీలక రంగాలలో ఇరు దేశాల మధ్య సంబంధాల పటిష్టత కీలకం అని ప్రధాని తెలిపారు. నికోసియాలో మోడీ ప్రెసిడెంట్‌తో చర్చలు జరుపుతారు. కాగా లిమాసాల్‌లో జరిగే వ్యాపారవేత్తల సమావేశంలో పాల్గొంటారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు వారిని ఆహ్వానిస్తారు. కెనడాలోని కనన్‌స్కిలో జరిగే జి 7 సదస్సులో కూడా భారత్ తరఫున ప్రధాని మోడీ ప్రాతినిధ్యం వహిస్తారు.

# జనగణనపై నేడు నోటిఫికేషన్

ఈ కార్యక్రమం 2027లో ఆరంభం అవుతుంది. రెండు దశల్లో పూర్తి కావాలని నిర్ణయించారు. జనగణన కార్యక్రమ ఏర్పాట్లను అమిత్ షా కేంద్ర హెూం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఇతర సీనియర్ అధికారుల సమావేశంలో అడిగి తెలుసుకున్నారు.అమిత్ షాకు సంబంధిత ప్రక్రియ ఏర్పాట్ల గురించి హెూం శాఖ కార్యదర్శితో పాటు జనాభా లెక్కల సంబంధిత కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణన్ , ఇతర సీనియర్ అధికారులు వివరించారు. అవసరం అయిన సిబ్బంది, జనగణనలో ఎదురయ్యే ఇబ్బందులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యల గురించి ఈ భేటీలో సమీక్షించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. జనాభా లెక్కల ప్రకియకు దేశవ్యాప్తంగా దాదాపు 34 లక్షల మంది వరకూ జనాభా లెక్కల సేకర్తలు , పూపర్‌వైజర్లు, వీరికి తోడుగా దాదాపు 1.3 లక్షల మంది వరకూ సెన్సస్ నిర్వాహకులు అందుబాటులో ఉంటారు. జనాభా లెక్కల ప్రక్రియ ఆరంభం తరువాత భారత్‌లో జరిగే 16వ సెన్సస్ ఇదే. ఇక దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాతి క్రమంలో ఇది 8వ జనాభా లెక్కల సేకరణ అయింది.

### మూడో రోజూ ఇరాన్- ఇజ్రాయెల్ దేశాల మధ్య

# భీకర దాడులు

శుక్రవారం జూన్ 13, 2025న ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై దాడులు ప్రారంభించింది. తమ దేశానికి తీవ్రమైన ముప్పుగా భావిస్తున్న అణుకేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడులు జరిపింది. ఇస్ఫహాన్, ఫోర్డోలోని అణు సౌకర్యాలు.. నటాంజ్‌లోని అణు సమృద్ధీకరణ ప్లాంట్ లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడులు చేసింది. ఫలితంగా ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, టెహ్రాన్‌లోని రక్షణ మంత్రిత్వ శాఖ భవనాలు కుప్పకూలాయి. షహరాన్ ఆయిల్ డిపో, టెహ్రాన్‌లోని గ్యాస్ డిపో భారీ నష్టానికి గురయ్యాయి. దాదాపు 200కు పైగా యుద్ధ విమానాలు, డ్రోన్లతో ఇరాన్ మీద ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఫలితంగా ఇరాన్‌లో 78 మంది మరణించారని, 320 మందికి గాయాలయ్యాయని ఇరాన్ ఐక్యరాజ్య సమితి రాయబారి తెలిపారు. ఇందులో సామాన్య పౌరులు, పిల్లలు కూడా ఉన్నారు.
దీంతో ఇరాన్ జూన్ 13, 14 తేదీల్లో ఇజ్రాయెల్ మీద ప్రతీకార దాడులు చేపట్టింది. 100 కంటే తక్కువ బాలిస్టిక్ మిస్సైల్స్, 100కు పైగా డ్రోన్లతో ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. టెల్ అవీవ్, జెరూసలేం, హైఫా, రిషోన్ లెజియోన్‌లోని సైనిక స్థావరాలు లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులు చేసింది. అయితే, కొన్ని మిస్సైల్స్.. రిషోన్‌లోని నివాస ప్రాంతాలను, టెల్ అవీవ్‌లోని అపార్ట్‌మెంట్ బ్లాక్‌లను తాకాయి. దీంతో ఇజ్రాయెల్‌లో కనీసం 13 మంది మరణించారు, డజన్ల కొద్దీ గాయపడ్డారు. అయితే, ఇరాన్ దాడుల్ని ఇజ్రాయెల్ తన ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థ, అలాగే అమెరికా, బ్రిటన్, జోర్డాన్ సైనిక సహాయంతో చాలా మిస్సైల్స్‌ను అడ్డుకుని నష్టాన్ని కొంతమేర నివారించుకుంది. ఇరాన్ దాడుల్లో 10 మంది మరణించారు. దీంతో యుద్ధ తీవ్రత మరింత పెరిగింది.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

పాఠశాలలు తెరచిన నాటికి సకాలంలో ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమ లు చేయడంతో విద్యార్థులకు ఉపయోగపడిందన్నారు. వైసీపీ పాలకులు రాష్ట్రంలో 67.27 లక్షల మందికి అమ్మఒడి ఇచ్చామని చెప్పి కేవలం 42 లక్షల మందికి మాత్రమే ఇచ్చారని మంత్రి ఆరో పించారు. ఫీజు రీఎంబర్స్ మెంటు పథకం బకాయిలు పెట్టడంతో కూటమి ప్రభుత్వంపై భారం పడిందన్నారు. తల్లులు లేనివారికి తండ్రి లేదా సంరక్షకుని ఖాతాలో తల్లికి వందనం డబ్బులు జమచేశామన్నారు. పాఠశాలలు తెరచిన రోజే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు అందచే శామన్నారు. రాష్ట్రంలో 9600 ఆదర్శ పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడిని నియమించి విద్యాప్రమాణాలు మెరుగుకు చర్యలు చేపట్టామన్నా రు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాని కి హాస్టళ్లకు సన్నబియ్యం ఇప్పటికే సరఫరా చేశామన్నారు. గత ప్రభుత్వం నాడు- నేడు పథకంతో నిధులు కాజేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకొచ్చి గాడిలో పెట్టామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం అమలుచేస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పథకంలో చేరితే నెలకు రూ.3 వేల పింఛన్



**రైతులకూ ఉంది పింఛన్**

**- కర్షకుల భవితకు కేంద్రం భరోసా**

**ప్రధానమంత్రి కిసాన్ మన్‌ధన్ యోజన ద్వారా వారికి జీవితకాల పింఛన్**

**కర్నూలు బ్యూరో, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్):**
నేల తల్లిని నమ్ముకొని ఆరుగాలం శ్రమిస్తారు రైతులు. ఒంట్లో ఓపికున్నంత వరకు పంటలు సాగు చేస్తారు. జాతికి మెతుకునిచ్చి బతుకు నిలుపుతాడు. దేశ సౌభాగ్యానికి పునాదిరాళ్లు సాగుదారులు. అన్నదాత చల్లగా ఉంటేనే, మన కడుపు చల్లగా ఉంటుంది. అటువంటి కర్షకులకు వయసుడిగిన తర్వాత నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. వృద్ధాప్యంలో వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తోంది.
అన్నదాతలు అరవై సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి నెలా రూ.3000ల చొప్పున సౌకర్యాన్ని కల్పిస్తోంది. వృద్ధాప్యంలో రైతులకు ఆసరా కల్పించేందుకు ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. 18 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉన్నకర్షకులు ఈ పథకానికి అర్హులు. ఐదెకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న కర్షకులు, పీఎం కిసాన్ లబ్ధిదారులు వివరాలు నమోదు చేసుకోవచ్చు. పన్ను చెల్లింపుదారులు, ఉన్నతమైన ఆర్థిక స్థితి కలిగి సామాజిక భద్రత పథకాల పరిధిలో ఉన్నవారికి ఇది వర్తించదు.60 సంవత్సరాల తర్వాత రైతుకు ప్రతి నెలా రూ.3000ల పింఛన్ వస్తుంది. ఒకవేళ రైతు మరణిస్తే నామినీగా ఉన్నవారికి ప్రతి నెలా రూ.1500 జీవిత కాలం అందుతుంది.



**దరఖాస్తు చేసుకోవడం ఇలా :**

తొలుత పీఎం కిసాన్ కేఎంవై పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. మొదట ఆధార్ కార్డు, నామినీ వివరాలతో అర్జీ డౌన్‌లోడ్ చేసుకొని సంతకం చేసి అప్‌లోడ్ చేయాలి. అనంతరం పింఛన్? కార్డు వస్తుంది. ప్రధానమంత్రి కిసాన్ పథకానికి అనుసంధానమైన బ్యాంకు ఖాతా నుంచి ప్రీమియం నగదు చెల్లించాలి.

# నిర్ధేశించిన గడువులోగా భూ సమస్యల పరిష్కారం..

**పదేళ్లలో పడ్డ గోసను రెవెన్యూ సదస్సుల్లో ఆవేదనతో రైతులు చెప్పుకుంటున్నారు..**

**7,578 రెవెన్యూ సదస్సుల్లో 4.61 లక్షల దరఖాస్తులు స్వీకరణ..**

**ఐదు నక్షా గ్రామాల్లో శరవేగంగా భూ సర్వే.. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

**(హైదరాబాద్): జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్):**
రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై రైతులు చేసుకున్న దరఖాస్తులను నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించాలని రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 3వ తేదీ నుంచి హైదరాబాద్ జిల్లా మినహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఇప్పటి వరకు 561 మండలాల్లో 7,578 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వెల్లడించారు.ఈ సదస్సుల్లో 4.61లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈసదస్సులు ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.
వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మానవతా దృక్పథంతో వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణపై అధికారులతో ఆదివారం నాడు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూభారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆగస్టు 15వ తేదీనాటికి అన్ని భూ సమస్యలను పరిష్కరించాలని ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు.
గత పదేళ్ల కాలంలో భూ సమస్యలకు సంబంధించి రైతులు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు.ధరణి చట్టం వచ్చాక తమ ప్రమేయం లేకుండానే రైతులు భూ సమస్యల్లో చిక్కుకున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ యంత్రాంగం ధరణి



కారణంగా ఉత్సవ విగ్రహాల్లా మారిపోయారు. ప్రతిదానికి కోర్టు మెట్లు ఎక్కడమేతప్ప రైతుకు మరోదారి లేకుండా పోయింది.దాదాపు గత రెండు నెలలుగా భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో దాదాపు 50 ప్రాంతాల్లో తాను స్వయంగా పాల్గొనడం జరిగిందని, ఆసదస్సుల్లో రైతులు తమ గోసను ఆవేదనతో చెప్పుకోవడం తనను ఎంతో బాధకు గురిచేసిందన్నారు.
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం.ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పకడ్బందీగా రైతులకు మేలు చేసేలా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.

**శరవేగంగా భూ సర్వే**

రాష్ట్రంలో తరతరాలుగా సర్వే చేయని లేదా సర్వే రికార్డులు లేని ఐదు నక్షా గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన భూసర్వే శరవేగంగా సాగుతోందని మంత్రి పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో నక్షా గ్రామాలను గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో సర్వే చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 413 నక్షా గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా గత నెల మూడవ వారం నుంచి సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పైలెట్ గ్రామాలుగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్‌లో 422 ఎకరాలకు 337 ఎకరాల్లో సర్వే పూర్తయిందన్నారు. జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామంలో 626 ఎకరాలకు 269 ఎకరాలు,ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ లోని 845 ఎకరాలకు 445 ఎకరాలుములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502ఎకరాలకు 232 ఎకరాలు సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలకు 308 ఎకరాలలో సర్వే పూర్తయిందని తెలిపారు మొత్తం ఐదు గ్రామాల్లో 2988 ఎకరాలకు గాను ఇప్పటివరకు 1591 ఎకరాల్లో సర్వే పూర్తిచేయడం జరిగిందన్నారు.మరో వారం పదిరోజుల్లో సర్వే ప్రక్రియను మొత్తం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.
చిన్న వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో భౌతికంగా ఈ సర్వే జరుగుతోందని మంత్రి వివరించారు.ఈ నూతన విధానాల వల్ల భూమి సమాచారం, పారదర్శకత,వివాద పరిష్కారం,భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుందని ఫలితంగా రైతులు, గ్రామీణ భూ యజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా

# ఆధునిక విద్యాబోధన

**(మొదటి పేజీ తరువాయి)**
ఆరు ప్రముఖ సంస్థలతో విద్యాశాఖ ఈ ఒప్పందాలు చేసుకుంటుందని తెలిపారు. నందన్ నీలేకని నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్‌పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థలు ప్రభుత్వంతో ఈ ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తుంది.%-% నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేథ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌తో 540 పాఠశాలల్లో పని చేస్తుంది. దశలవారీగా 33 జిల్లాల పరిధిలో 5 వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరిస్తుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు,



మ్యాథ్స్ బేసిక్స్‌ను ఈ సంస్థ అందిస్తుంది.%-% ఫిజిక్స్ వాలా ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు విదార్థుల్ని సన్నద్ధుల్ని చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తారు.%-% ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో వీడియో ఆధారిత స్టీమ్ ద్వారా శిక్షణ అందిస్తుంది.%-% డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 (ఇంటర్) వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలను ప్రారంభిస్తుంది.%-% పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్, కంప్యూటేషనల్ థింకింగ్‌పై శిక్షణ ఇస్తుంది.
%-% ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యావకాశాలను మెరుగుపరుస్తుంది.ఈ ఒప్పంద కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్, విద్యాశాఖ స్పెషల్ సెక్రటరీ హరిత, ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సీఈవో జగదీశ్‌బాబు, ప్రజ్వల ఫౌండేషన్ చీఫ్ డాక్టర్ సునీతా కృష్ణన్, ఫిజిక్స్ వాలా కో-ఫౌండర్ ప్రతీక్ మహేశ్వరి, ఖాన్ అకాడమీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ స్వాతి వాసుదేవన్, పైజామ్ పౌండేషన్ ఫౌండర్ షోయబ్‌దార్, ఎడ్యుకేట్ గర్ల్స్ సీఇఓ గాయత్రి నాయిర్ లోబో తదితరులు పాల్గొన్నారు.



# అసౌకర్యాలకు నిలయంగా విద్యుత్ కార్యాలయం

- శిథిలావస్థకు చేరుకున్న అతిథి గృహాలు
- పచ్చదనం కోల్పోయిన ఉద్యానవనం
- ఉద్యోగులు భద్రతగా విధి నిర్వహణ





**అనంతపురం ప్రతినిధి జూన్ 15 ( రిపబ్లిక్ న్యూస్ ):** వినియోగదారులు విద్యుత్ బిల్లులు, నూతన కనెక్షన్లు, స్తంభాలు, మీటర్లు తదితర అంశాల మీద ప్రజలు అధిక సంఖ్యలో కార్యాలయాలకు వచ్చి వెళుతుంటారు. ఈ క్రమంలో ప్రధాన గేటు దగ్గర బోర్డు లేకపోవడం వలన కార్యాలయం ఎక్కడ ఉందో తెలియక ప్రజలు అయోమయంలో పడుతుంటారు. అందులో భాగంగా నగరంలో మున్నా నగర్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న విద్యుత్ ప్రధాన కార్యాలయం శుభ్రత సౌకర్యం లేని అపరిశుభ్రతతో దర్శనమిస్తోంది. కార్యాలయం ప్రధాన గేటు పక్కనే ఉన్న ఉద్యానవనాన్ని కార్యాలయ సిబ్బంది నిర్వహించలేక నిరుపయోగంగా మారింది. ఎటు చూసినా పరిశుభ్రంగా ఉండాల్సిన కార్యాలయం అపరిశుభ్రతతో కనిపిస్తోంది. కార్యాలయ సిబ్బంది అధికారులు ఉపయోగించే అతిథి గృహం నిర్వహించలేక శిథిలావస్థకు చేరుకుంది..ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది మానసిక ఉల్లాసానికి క్రీడలు నిర్వహించే స్థలం పరిసర ప్రాంతం
అధ్వాన్నంగా మారింది. ఏళ్ల తరబడి అతిథి గృహం నిరుపయోగంగా మారినా అధికారులలో స్పందన కనిపించకపోవడం గమనార్హం. ప్రధాన కార్యాలయపు బోర్డు వెనక చెట్ల మధ్య మురికి నీరు ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతున్నా వాటి వైపు కన్నెత్తి చూడకుండా కార్యాలయ ఆవరణములో శుభ్రతపై దృష్టి పెట్టకుండా కేవలం ఆదాయం వైపే అధికారులు విధి నిర్వహణలో మునిగి తేలుతున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అధికారులు ఆరోగ్యంగా విధులు నిర్వర్తించొచ్చు. శుభ్రత లేని కార్యాలయాలలో భద్రతగా అధికారులలు పనిచేస్తున్నా రోగాల బారిన పడక తప్పలేదు.కార్యాలయ ఆవరణంలో మురుగు నీరును తొలగించి వాటిపై బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. అలా లేని పక్షంలో కార్యాలయ ఉద్యోగులకు, సిబ్బందికి విష జ్వరాల బారిన పడే అవకాశం ఉంది. వీటి వల్ల విధి నిర్వహణకు ఆటంకం కలిగి
ఉద్యోగులు సెలవు దినాలలో ఉండాల్సి వస్తుంది. అందువల్ల మిగతా ఉద్యోగస్తులకు పనిభారం అధికమవుతుంది. అందువలన వీటిని అధికారులు గమనించి కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచే దిశగా కార్మికులకు తగిన సూచనలు తెలియజేసి శుభ్రత వైపు చర్యలు చేపట్టాలి.ఐదారు సంవత్సరాలు పైగా అతిథి గృహాన్ని మూసివేశారు.

## నిరుపయోగంగా అతిథి గృహం

అతిథి గృహం నిరుపయోగంగా ఉండడం వలన ఇతర జిల్లాల నుంచి వచ్చే అతిథులు ఇబ్బంది పడతారు.కనుక అధితులు లాడ్జిలలో ఉండాల్సి వస్తుంది.వాటి వల్ల వచ్చే అతిథులకు అధిక భారం అవుతుంది అయితే తక్కువ అద్దెతో అతిథి గృహాలను ఇస్తారు.ఐదారు సంవత్సరాలుగా నిరుపయోగంలో ఉంది కాబట్టి ఇతర జిల్లాల నుంచి వచ్చే ఉన్నత అధికారులకు
జేఎన్టీయూ కు వెళ్లేదారిలో ఎస్సీ ఆఫీసులో కమిటీహాలు,అతిథి గృహం ఈ రెండిటిని పవర్ ఆఫీస్ అధికారులు వినియోగించుకుంటున్నారు. అయితే ఐదారు సంవత్సరాలుగా ఉపయోగించని అతిథి గృహం శిథిలావస్తుకు చేరుకుందా , మరమ్మత్తులు చేయడానికి అనుమతిలో ఉందా, నిధులు లేక నిరుపయోగంగా వదిలేశారా అన్నది తెలియాల్సి ఉంది. ప్రధానంగా ప్రజలు ఇంటి నెంబరు ఫోన్ నెంబర్లు నమోదు చేసుకుని రికార్డులను భద్రపరచు భవనం పూర్తిగా శిథిలావస్తుకు చేరుకుంది. పక్కనే ఉన్న పాత రేకుల షెడ్డులో విద్యుత్ మీటర్లు భద్రపరుస్తున్నారు. ఏది ఏమైనా అసౌకర్యాలకు నిలయంగా శిథిలావస్థకు చేరుకున్న అతిథి గృహం పచ్చదనం కోల్పోయిన ఉద్యానవనం పై ఉన్నతాధికారులు ఏ విధమైన నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.









# ఈనెల 17న ఎడారీకరణ నివారణ దినోత్సవం

## ఎఎఫ్ ఎకాలజీ డ్కెరెక్టరు డాక్టర్ వైవి.మల్లారెడ్డి

**అనంతపురం, జూన్ 15 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఈనెల 17వ తేదిన ప్రపంచ ఏడారీకరణ నివారణ దినోత్సవం పురస్కరించుకుని ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించన్నుట్టు ఎఎఫ్ ఎకాలజీ డ్కెరెక్టరు వైవి.మల్లారెడ్డి తెలిపారు. అనంతపురం నగరంలోc ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రకృతి సంపదను కొల్లగొడుతుండటం మూలంగా కరువులు, ఏడారీకరణ, వాతావరణ మార్పులు పెద్దఎత్తున సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రకృతిని కాపాడుకునే విధంగా జీవన విధానంలో మార్పులు రావాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మనిషి ప్రకృతికి యజమాని కాదు, ధర్మకర్త మాత్రమేనని తెలిపారు. కావున దీనిని సక్రమంగా విcయోగించుకునే విధంగా వ్యవసాయ విధానంలోనూ మార్పులు తీసుకcరావాల్సిన అవసరముందన్నారు. రసాయన పద్దతులను విడనాడి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సి ఉందన్నారు. ఈ విధానంపై గడిచిన నాలుగు దశాబ్ధాలుగా ఎఎఫ్ ఎకాలజీ




పcచేస్తోందని గుర్తు చేశారు. సహజ పద్దతుల్లో వ్యయసాయం చేపట్టడం ద్వారా ప్రకృతిని కాపాడగలమని వివరించారు. జిల్లాలో ఎఎఫ్ ఎకాలజీ ఈ పద్దతులను రైతులకc అలవరించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ విధానాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లడంలో భాగంగానే ఈనెల 17వ తేదిన ఏడారీకరణ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించాలని తలపెట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఈ పద్దతుల్లో చేపడుతున్న వ్యవసాయ విధానలకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం



జరుగుతుందన్నారు. ఎఎఫ్ ఎకాలజీ సిఒఒ మురలీకృష్ణ మాట్లాడుతూ ఈనెల 17వ తేదిన అనంతపురం నగరంలోc పంగల్ రోడ్డులోనున్న విభిన్న ప్రతిభావంతుల ఆర్డీటీ హైస్కూల్‌లో సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటలకc ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమాcకి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టరు వినోద్ కcమార్ హాజరవుతారని చెప్పారు. కావున ఈ కార్యక్రమంలో రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుcచ్చారు. ఈ కార్యక్రమంలో మీడియా కో ఆర్డినేటరు ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీ 42వ వర్ధంతి

## ఆర్ట్స్ కాలేజ్ తెలుగు ప్రొఫెసర్ అంకె శ్రీనివాసులు





**అనంతపురం ,జూన్ 15 ( రిపబ్లిక్ న్యూస్ ) :** నగరంలోని శ్రీశ్రీ నగర్ లో ప్రజానాట్యమండలి ఐద్వా ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ప్రముఖ తెలుగు కవి హేతువాది,నాస్తికుడు, విప్లవ, కార్మిక, కష్టజీవుల, విద్యార్థి, మహిళా ఆశాజ్యోతి అయిన శ్రీరంగం శ్రీనివాసరావు 42వ వర్ధంతి సందర్భంగా శ్రీ శ్రీ నగర్, అంబేద్కర్ కాలనీ వాసులు శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ట్స్ కాలేజ్ తెలుగు ప్రొఫెసర్ అంకె శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజ్ ప్రొఫెసర్ మాట్లాడుతూ శ్రీశ్రీ 1910 ఏప్రిల్ 30న జన్మించి 1983 జూలై 15న మరణించడం జరిగిందన్నారు ఆయన చిన్నతనం నుండే కార్మికులు కష్టజీవులు పేదలు, మహిళలు విద్యార్థుల సమస్యల పట్ల సమాజం అభివృద్ధి వైపు రచనా గేయాలు రాయడం జరిగిందన్నారు అనంతరం 1930 లోనే మహాప్రస్థానం మహాప్రపంచం మరో ప్రపంచం విశాలాంధ్రలో ప్రజారాజ్యం అమ్మ అనువాద నాటికలు పాడవోయి భారతీయుడా అగ్నిజ్వాల ఉక్కు పిడికిలి లాంటి సినిమా పాటలు ఎన్నో చైతన్యవంత గీతాలు రచించారు. అలాంటి మహానుభావుల యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని తెలియజేశారు ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రమ్మ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం కృష్ణమూర్తి ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు దప్పు మహేష్, ప్రజానాట్యమండలి కళాకారులు పుల్లన్న నాగేంద్ర, లక్ష్మీనారాయణ, ఆదినారాయణ, ప్రకాష్ రెడ్డి ,వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# టి 20 పోటీలో ఏ ఎస్ వి బీ జట్టు ఘన విజయం



**అనంతపురం ,జూన్ 15 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా ఆర్ డి టి మైదానంలో ఆదివారం పేరెంట్స్ ఫైనల్ మ్యాచ్ ను నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతిరోజు పిల్లల్ని పిలుసుకొని వచ్చి క్రికెట్ ప్రాక్టీస్ కి వదిలివెల్లే పేరెంట్స్ కోసం క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించారు. ఆదివారం ఫైనల్ చేరుకున్న ఇరుజట్లు ఆర్ డి టి విన్సెంట్ ఫెర్రర్ గ్రౌండ్ లో క్రికెట్ మ్యాచ్ లు అట్టహాసంగా జరిగాయి కుటుంబాలతో కలిసి వచ్చి ఆడటం వలన ఒక పండగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రికెట్ కోఆర్డినేటర్ యోగి, ఆర్ డి టి స్పోర్ట్స్ మేనేజర్ శ్రీదేవి, కోచ్ ప్రవీణ్



,పేరెంట్స్ పాల్గొన్నారు. అనంతపూర్ స్పోర్ట్స్ విలేజ్ లో శిక్షణ పొందుతున్న పిల్లల పేరెంట్స్ క్రికెట్ మ్యాచ్ ను ఆదివారం ఫాదర్స్ డే సందర్భంగా నిర్వహించారు.ముందుగా బి టీమ్ 20 ఓవర్లకి 5 వికెట్ల నష్టానికి 175 పరుగులు తీసింది. తరువాత దిగిన ఏ టీం 20 ఓవర్లకు 8 వికెట్ల నష్టానికి 139 పరుగులు తీసింది. దీంతో బీ టీం 36 పరుగులతో ఫైనల్లో విజయం సాధించింది. అద్భుత బ్యాట్స్మెన్ గా అబ్దుల్ రాణించారు.అద్భుత బౌలర్ గా శ్రీనివాసులు రాణించగా అద్భుత ఫీల్టర్ రమేష్ గా ,అద్భుతంగా ఫైనల్ మ్యాచ్ లో వర్ల రామయ్య. రాణించారు. మెడల్స్, మూమెంటోలు, క్రికెట్ ప్రైజ్ లు విజేతలకు అందజేశారు.ఈ క్రికెట్ ప్రైజ్ లు అందుకునే తరుణంలో జోరున వర్షం పడింది. పిల్లలు వర్షంలో



కేరింతలు కొడుతూ ఆనందోత్సాహాల్లో మునిగితేలారు. అనంతరం కనగానపల్లి దాసరి నాగరాజ్ క్రికెట్ ప్లేయర్లకు, పిల్లలకు, తల్లిదండ్రులకు భోజనాలు స్పాన్సర్ చేశారు.



రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.2023/87888
సోమవారం16 జూన్ 2025

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 15)** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ఒలంపిక్ రన్ ను విజయవంతం చేయండి.

## - ఒలింపిక్ సంఘం చైర్మన్ కె యి ప్రభాకర్ పిలుపు

**కర్నూలు ప్రతినిధి జూన్ 15(రిపబ్లిక్ న్యూస్)**



జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మాజీ మంత్రివర్యులు కేఈ ప్రభాకర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న కేఈ ప్లాజా లో కఒలింపిక్ కమిటీ , క్రీడా సంఘాల సమావేశంలో జరిగింది కె యి ప్రభాకర్ ఒలింపిక్ పరుగు విజయవంతం గా నిర్వహిచేందుకు నిర్వహణ ఏర్పాట్ల పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఒలంపిక్ పరుగును కర్నూల్ నగర వీధుల్లో వైభవంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామని అదే తరహాలోనే ఈనెల 23వ తేదీన జరిగే ఒలంపిక్ పరుగులో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. పోటీల నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను అదేవిధంగా పరుగును విజయవంతంగా చేసేందుకు క్రీడా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు కె యి జగదీష్ కుమార్, కార్యదర్శి జి శ్రీనివాసులు, జిల్లా ఒలింపిక్ సీఈఓ పి విజయ్ కుమార్, హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి రుద్రా రెడ్డి, కరాటే సంఘం కార్యదర్శి ఆరిఫ్, టైక్వాండో అసోసియేషన్ ఇంచార్జ్ సతీష్ కుమార్, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, శివకుమార్ వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# సంక్షేమ కంటే కక్ష్య సాధింపు చర్యలకు ప్రభుత్వం పాధాన్యత

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి




**కర్నూలు ప్రతినిధి జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**ఒక్కరి మీద 14 కేసులు నమోదు చేసి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారు. పోసాని కృష్ణమురళి పై 16 స్టేషన్ లో కేసు నమోదు చేశారు.సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు పై కూడా కూటమి ప్రభుత్వం కుట్రలు చేసి అక్రమ అరెస్టు చేశారు.మాజీ ఎంపీ, మంత్రులపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసి, మహిళలకు రక్షణ లేదు.దళిత విద్యార్థులపై అక్రమ కేసులు నమోదు చేసి, ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా కేసులు నమోదు చేశారు.రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ నేతలు అక్రమాలు చేసిన పట్టించుకోవడం లేదు.కూటమి ప్రభుత్వం 87 లక్షలమంది తల్లికి వందనం ఇవ్వాలి కానీ 67 లక్షల మందికే తల్లికి వందనం ఇచ్చి మోసం చేశారు.అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి మహిళలకు 1500 రూపాయలు ఇచ్చే సంక్షేమ పథకాలు ఎగనామం పెట్టారు.సంక్షేమ పథకాలు ఇచ్చామని చంద్రబాబు నాయుడు ప్రజలను మబ్యపెడుతున్నారు.కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పై పుస్తకం ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నాం.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. వాటి పై కూడా కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు ప్రయత్నం చేస్తున్నారని.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితో నే తల్లికి వందనం అమలు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుంటే కూటమి నేతలకు నిద్ర లేకుండా చేస్తామని హెచ్చరించిన ఎస్వీ మోహన్ రెడ్డి ... ఈ కార్యక్రమంలో kdcc బ్యాంక్ మాజీ చైర్మన్ ఎస్ వి విజయ మనోహరి ఆలూరు MLA విరూపాక్షి ,ex mla దేవమ్మ బుట్టా రేణుక కొడుమూరు ఇంచార్జీ సతీష్ గరు మేయర్ రామయ్య కార్పొరేటర్లు, అనుబంధ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుంది

## ఎంపీ బస్తిపాటి నాగరాజు..

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 15)**

94 శాతం సీట్లతో ప్రజలు అధికారం ఇచ్చారు తొలి ఏడాది రెట్టింపు సంక్షేమం, రెట్టింపు పథకాలతో పాలన సాగిస్తున్నాం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలను నెరవేరుస్తున్నారు తల్లికి వందనం పథకం పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు అర్ధరాహితం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్, ఆ పార్టీ నాయకులు ప్రభుత్వం పై విషం కక్కుతున్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందాలనే దుర్బుదితో ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు. చేస్తున్నారు.ఏడాది పాలన పై ఎం.పి తన కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం, అరాచక పాలనతో విసుగు చెందిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో అధికారం కట్టబెట్టారాన్నారు. ఎన్నికల్లో



భారీ విజయాన్ని అందుకున్న కూటమి ప్రభుత్వం తొలి ఏడాది రెట్టింపు సంక్షేమం, రెట్టింపు పథకాలతో పాలన సాగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ పక్క ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మరో పక్క అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా భావిస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలతో ప్రభుత్వం పై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ప్రజలు జగన్ పార్టీని తిరస్కరించినా వారిలో మార్పు రావడం లేదని విమర్శించారు.. నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇక తల్లికి వందనం పథకం పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు అర్ధరాహితమన్నారు. గత ప్రభుత్వం ఇంట్లో అందరికి అమ్మ వడి ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇవ్వడంతో పాటు ఆ డబ్బుల్లో కోత విధించలేదానని ప్రశ్నించారు...తమ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామని, గతంలో మాదిరిగానే పాఠశాలల నిర్వహణకు రూ.రెండు వేలు కేటాయిస్తే నిధులు దూర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తున్నారన్న ఎం.పి నాగరాజు.ఇప్పటికైనా జగన్ తో పాటు ఆయన పార్టీ నాయకులు ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలు మానుకొని, చేస్తున్న అభివృద్ధిని ప్రోత్సహించాలని..లేదా ఇప్పుడు వచ్చిన 11 సీట్లు కూడా వచ్చే ఎన్నికల్లో రావన్నారు.

# మన పిల్లలను, మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం

## - నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిద్దాం:-డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు(సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు)

**పాములపాడు జూన్ 15 రిపబ్లిక్ న్యూస్:-**

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మన పిల్లలను- మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఴ% వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాలలో 2009 తర్వాత విద్యాశాఖ అధికారులు బడిబాట, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు విద్యార్థులు లేక కొన్ని చోట్ల మూత పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2009 సంవత్సరానికి ముందు ప్రతి మండలంలో విద్యాశాఖ అధికారులు ఎంపీడీవో, తాహాసిల్దార్, ఎస్సై, ఎస్జీవో, తదితర అధికారులతో కూడిన కమ్యూనిటీ మొబలైజేషన్ టీం ను ఏర్పాటు చేసి జీపు క్యాంపు ద్వారా ప్రతి గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉన్న హెచ్ఎం, అంగన్వాడి వర్కర్ల సహకారంతో ప్రతి ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అభివృద్ధికి పూల బాటలు వేసి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిరాళ్లు వేసేవారు అన్నారు. కానీ ఈ కార్యక్రమాలు విద్యాశాఖ అధికారులు 2009 తర్వాత చేయకపోవడంతో, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను మూతపడే విధంగా



చేసుకున్నారన్నారు. దీనికి కారణంగానే డీఎస్సీ పోస్టులు గత 15 సంవత్సరాలుగా తగ్గయన్నారు. ఈ విధంగా రెండు ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రంలో తెలుగు, ఉర్దూ, తదితర భాషల పాఠశాలలు మూతపడడంతో, ఆ బిల్డింగులు ఆ సాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారాయని అన్నారు. కొన్ని చోట్ల ఖర్చుపెట్టి పాఠశాల భవనాలు నిర్మిస్తే, అవి ఇప్పుడు నిరుపయోగంగా మారాయన్నారు. కనుక గ్రామాల్లో పట్టణాల్లో ఉన్న ప్రజలు అర్థం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో, కాలేజీలలో చేర్పించి నిరుద్యోగులకు టీచర్ పోస్టులు, స్థానిక పొదుపు మహిళలకు వంట ఏజెన్సీల, స్కావెంజర్ల ఉపాధి పోస్టులు కల్పించాలన్నారు. మన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆడుతూ - పాడుతూ చదువుకునేందుకు అద్భుతమైన వాతావరణం ఉందన్నారు.

పేద విద్యార్థులకు ఆకలి వేసే మధ్యాహ్నానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందన్నారు. బడి గంట మోగేసరికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా విద్యార్థులందరికీ సరికొత్త యూనిఫామ్, పుస్తకాలు, షూ, బెల్ట్, బ్యాగు ప్రభుత్వము పంపిణీ చేయడం జరిగిందన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కో విద్యార్థి కి 13 వేల రూపాయల ప్రకారం, ఆ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే ఆ ప్రకారం అందరికీ అకౌంట్లో వేయడం జరిగింది, ఇంకా జరుగుతుందన్నారు మన బాలలే మన ప్రపంచం అని,వారి చదువే మనకు గీటురాయి అని,ఉపాధ్యాయులే మనకు దిక్సూచి అని అన్నారు.కనుక పిల్లలు బడికి-పెద్దలు పనికి అనే నినాదంతో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదామని, దీనికి ప్రతి ఒక్కరి సహకారం కావాలన్నారు. పిల్లల బంగారు భవితకు మనమందరం కలిసి బాటలు వేద్దాం అని అన్నారు. ఈ విద్యా సంవత్సరం జూన్ -12న ప్రారంభమైన సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, విద్యాశాఖ మంత్రులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యా శాఖ అధికారులు, సిబ్బందికి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ప్రతి ఒక్కరికి, పేరుపేరునా శు భాకాంక్షలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

# యూత్ బ్లడ్ గ్రూప్ సేవలు అమోఘం

## : సీఐ ప్రవీణ్ కుమార్

**బనగానపల్లె జూన్ 15 రిపబ్లిక్ న్యూస్**

బనగానపల్లె ప్రభుత్వపాఠశాలో
యూత్ బ్లడ్ గ్రూప్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిదాయకమని బనగానపల్లె సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు యూత్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన ఏషియన్ హాస్పిటల్ డాక్టర్లచే ఉచిత రక్తనాళాల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో పాల్గొన్న 100 పైగా రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచిత మందుల పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత వైద్య శిబిర కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ



ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యూత్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధులు బనగానపల్లె ప్రజల కోసం చేస్తున్న సేవలు నేటి యువతకు ఆదర్శ దాయకమని అన్నారు. నేటి యువత సమాజం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ బ్లడ్ గ్రూప్ సభ్యులు దాదా పీర్, సయ్యద్, వలి,నుస్రత్ హుస్సేన్, మదార్, సాధక్ హుస్సేన్, హుస్సేన్ వలి తదితరులు పాల్గొన్నారు.




# మనం చదువుకున్న పాఠశాలకు మన వంతు సహాయం చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ప్రతినిధి జూన్15 (రిపబ్లిక్ న్యూస్)**

మనం చదువుకున్న పాఠశాలకు మన వంతు సహాయంగా అభివృద్ధి చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు లో సుబ్బారావు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రాథమిక విద్య అభ్యసించిన పాఠశాల.. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ఆ పాఠశాలలో రూ.13 లక్షలతో చేపట్టనున్న మరమ్మతు పనులకు నందికొట్కూరు ఎమ్మెల్యే తో కలిసి జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఎంఎఫ్ నిధుల కింద 13 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్, పెయింటింగ్, రూమ్ సీలింగ్, ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్, తదితర 5 ముఖ్యమైన పనులను చేసేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా హెడ్ మాస్టర్ తన దృష్టికి తీసుకుని వచ్చిన మిగిలిన పనులను కూడా 2 నెలల్లో శాంక్షన్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు%ఔ% తాను చదివిన పాఠశాలలో ప్రతిరోజు రెండు గంటల పాటు క్రికెట్ ఆడేవాడినని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.. పిల్లలు పాఠశాల



సమయం అయిపోయిన తర్వాత క్రీడల్లో కాసేపు పాల్గొని ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా జిల్లాలో 2 వేల 600 పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు%ఔ% మనం చదువుకున్న పాఠశాలకు, చదువుకునే రోజులలో సాయం చేసిన వ్యక్తులకు తిరిగి రుణం తీర్చుకునేందుకు కృషి చేయాలన్నారు%ఔ% పి4 కార్యక్రమంలో భాగంగా 69 మందిని మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలకు టై అప్ చేయడం జరిగిందన్నారు%ఔ% ఇందులో భాగంగా కర్నూలు నగరంలో 4 కోట్ల రూపాయలతో నిర్మించిన స్టేడియంను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు.. నందికొట్కూరులో ఉన్న డిగ్రీ కళాశాలలో కూడా పెయింటింగ్ పనులు చేయించడం జరిగిందన్నారు%ఔ% మనం చదువుకున్న పాఠశాలకు,



పేదరికం లో ఉన్న ప్రజలకు మన వంతు సాయం చేయాలని కలెక్టర్ తెలిపారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కలెక్టర్ గారు ఆయన చదివినటువంటి పాఠశాలను గుర్తుపెట్టుకుని అభివృద్ధి చేయడం అనేది చాలా గర్వించదగ్గ విషయమన్నారు.. నందికొట్కూరు ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ కి సంబంధించిన పనులు కూడా టెండర్ దశలో ఉన్నాయన్నారు.. పదోతరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులు చాలామంది డ్రాప్ ఔట్ అవుతున్నారని పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను తీసుకుని రావాలని కలెక్టర్ ని కోరారు.. నందికొట్కూరు ప్రాంతంలో ఉన్నటువంటి కుటుంబాల తలసరి ఆదాయం పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## నాగన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి.



నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్ప

**వెలుగోడు జూన్ 15 రిపబ్లిక్ న్యూస్** రెండు రోజుల క్రితం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన మోతుకూరు గ్రామ మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ బోగోలు నాగన్న కుటుంబ సభ్యులను ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ నాగన్న గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా, గ్రామపంచాయతీ వైస్ సర్పంచుగా, సింగల్ విండో వైస్ చైర్మన్ గా ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. అదేవిధంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలంటూ నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగోలు శివ శంకర్ నాయుడు ను ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈయన వెంట అంబాల ప్రభాకర్ రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి, బాలసుబ్బయ్య, రమణారెడ్డి, శివశంకర్ నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ సునీల్ కుమార్ కు గ్లోబల్ స్టార్ ఐకాన్ అవార్డ్

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 15, (రిపబ్లిక్ న్యూస్)**
గ్లోబల్ ఫౌండేషన్ తొమ్మిదవ వార్షికోత్సవంలో భాగంగా ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డా. వి.సురేష్ కుమార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ స్టార్ ఐకాన్ అవార్డ్ 2025 పురస్కారాల్లో భాగంగా పిఠాపురంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సునీల్ కుమార్ యాండ్ర గ్లోబల్ స్టార్ ఐకాన్ పుష్కారానికి ఎంపికయ్యారు. గ్లోబల్ ఫౌండేషన్ తొమ్మిదవ వార్షికోత్సవ కార్యక్రమాలు హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభ ప్రాంగణంలో ఉన్న కళా మారుతి వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి ముఖ్యఅతిథిగా 30 ఇయర్స్ ఇండస్ట్రీ డా. బి.పృథ్వీరాజ్, అతిథులు సినీ నటి పవిత్ర, మిస్ యూనివర్స్ 2022 డాక్టర్ సృజన, వర్ధమాన నటి కొల్లు నాగశ్రీ, సింగర్ మరియు యాంకర్ ప్రశాంతి, న్యాయవాది, సినీ ఆర్టిస్ట్ పసునూరి శ్రీనివాసులు, రియాల్టర్ ఆక్సిజన్ ఫౌండర్ %ఆ% సీఈవో డా. నంది రామేశ్వరరావు తదితరులు చేతుల మీదుగా డాక్టర్ సునీల్ కుమార్ యాండ్ర గ్లోబల్



స్టార్ ఐకాన్ అవార్డ్ 2025 అందుకున్నారు. సునీల్ కుమార్ పాత్రికేయ వృత్తిలో అతి చిన్న వయస్సులోనే ఎన్నో కథనాలు రాసి సమాజానికి దోహదపడేవిధంగా ఆయన రచనలు చేశారు. అదే విధంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటుడిగా, రచయితగా, దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. డా.సునీల్ కుమార్ యాండ్ర ఇప్పటికే పలు టివి ఛానళ్లు, పలు పత్రికల్లో పాత్రికేయుడిగా వివిధ హెూదాల్లో పనిచేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా డా. సునీల్ కుమార్ యాండ్ర మాట్లాడుతూ గ్లోబల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఫౌండేషన్ ఛైర్మన్ డా. వి.సురేష్ కుమార్ చేస్తున్న సేవకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డా. వి.సురేష్ కుమార్ "ఓహెూ" ఓటిటి లోగోను అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డా. వి. సురేష్ కుమార్ మాట్లాడుతూ చిన్న సినిమా, షార్ట్ ఫిలిమ్స్, కవర్ సాంగ్స్, ప్రైవేట్ ఆడియో వీడియోలు ఓహెూ ఓటిటి ద్వారా రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి హరీష్, కల్చరల్ ఆర్గనైజర్ యలమంచి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు 11వ వర్ధంతి విగ్రహావిష్కరణలో పాల్గొన్న శ్రీరాం రాజగోపాల్...



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
మాజీ శాసనసభ్యులు, దివంగత నేత స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు 11వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం నాడు నందిగామ పట్టణంలోని రైతుపేట నందు తంగిరాల ప్రభాకర రావు నూతన విగ్రహాన్ని కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం శ్రీరఘురామ్ గారు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య, పార్టీ నేతలతో కలిసి ప్రభాకరరావు విగ్రహాన్నీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ ఆవిష్కరించారు.



# కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికకు సిద్ధం అవుతున్న అధికార టీడీపీ.

**షీల్డ్ కవర్ తీర్పు నేపథ్యంలో అధికార పార్టీ వ్యూహాత్మక అడుగులు.**

**షీల్డ్ కవర్ తీర్పు సమానం అయితే మళ్ళీ ఎన్నిక పెట్టె యోచనలో అధికార యంత్రాంగం.**

**రేపు కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వేదికగా జరగనున్న చైర్మన్ ఎన్నిక.**

**ఎన్నిక అనివార్యం అయితే మెజారిటీ సభ్యులతో టీడీపీ ఖాతాలోకి కొండపల్లి మున్సిపాలిటీ.**

**కోర్టు ఆదేశాల మేరకు రేపు షీల్డ్ కవర్ ఫలితాన్ని వెల్లడించనున్న అధికారులు.**

**మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నేపథ్యంలో పోలీసుల ముందస్తు భద్రత చర్యలు.**

**కొండపల్లి, ఇబ్రహీంపట్నం పరిధిలో అదనపు బలగాల మొహరింపు.**

**నలుగురు కంటే ఎక్కువ మంది గుమ్మి గూడితే కటకటాల వెనక్కి నెట్టే విధంగా సెక్షన్ విధింపు.**




**ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి ప్రతినిధి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక జరిగితే టీడీపీలోకి వచ్చిన వైసీపీ కౌన్సిలర్ లతో సంబంధం లేకుండానే 15 మంది సభ్యులుతో టీడీపీ పాలకవర్గం ఏర్పాటుకు అవకాశం ఉంది. వైసీపీ బలం 14 గా ఉన్నప్పటికీ అందులో ఒక కౌన్సిలర్ ఇటీవల మరణించడంతో వైసీపీ నుండి ఓటు వేసే వారి సంఖ్య 13 గా ఉంది. అందులో కొందరు ఇప్పటికే టీడీపీకి జై కొట్టారు. దింతో ఆ సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. బాలాల పరంగా టీడీపీ పాలకవర్గం ఏర్పాటుకు ఎలాంటి అవరోధం లేదు. కానీ అసలు రగడ సొంత పార్టీ కౌన్సిలర్ల నుండి ఎదురైయ్యే అవకాశం ఉందని విస్తృత ప్రచారం జరుగుతోంది. చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు ఖరారు అయింది. అయితే ఆయన అభ్యర్థిత్వాన్ని కొందరు టీడీపీ కౌన్సిలర్లు పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. తాము అవసరమైతే రాజీనామా చేస్తామని చెబుతున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ వివాదం ఎన్నికకు శరాఘాతంగా పరిణమించే అవకాశం ఉంది. ఇదే కనుక జరిగితే టీడీపీకి అదనపు బలంగా మారిన వైసీపీ నుండి టీడీపీ లోకి వచ్చిన వైసీపీ కౌన్సిలర్ లు ఎమ్మెల్యే వసంత మాట వేద వాక్కు గా నడుచుకునే అవకాశం ఉంది. టీడీపీ నుండి వైసీపీ లోకి వచ్చిన వారి సంఖ్య కూడా గణనీయంగా ఉంది. దింతో కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ వశం చేసుకునే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఇక చైర్మన్ అభ్యర్థిగా చెన్నుబోయిన చిట్టిబాబుకు వ్యతిరేకంగా కొందరు టీడీపీ కౌన్సిలర్లు ఉన్నప్పటికీ వారికి పార్టీ అధిష్టానం నుండి నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసే అవకాశం ఉంది. ఆదేశాలు భేఖాతారు చేసినా వైసీపీ కౌన్సిలర్లు జై కోడితే సరిపోతుంది. ఎన్ని అడ్డంక్కులు ఎదురైనా ఎవరు వ్యతిరేకం వ్యక్తం చేసినా అవరోధాలు దాటుకుని చారిత్రాత్మక కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని అధికార టీడీపీ దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.. ప్రతిష్టాత్మక చైర్మన్ గా చెన్నుబోయిన చిట్టిబాబు పాలకవర్గాన్ని నడిపించే అవకాశం కనిపిస్తోంది.

# ఆల్ ఇండియా మెడికల్ ఎంట్రన్స్ నీట్ పరీక్ష ఫలితాల్లో ర్యాంకు సాధించిన యగ్నేశ్వర్ ను అభినందించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ , శ్రీరాం శ్రీదేవి దంపతులు.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటజూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)** నిన్న వెలువడిన ఆలిండియా మెడికల్ ఎంట్రన్స్ నీట్ పరీక్ష ఫలితాలలో జగ్గయ్యపేట విద్యార్థి వద్దేపల్లి యజ్ఞేశ్వర్ రికార్డుస్థాయిలో ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో 2168 ర్యాంక్, ఒబిసి క్యాటగిరిలో 741ర్యాంక్ సాధించాడు. 590/720 మార్కులతో, 99.8964838 పర్సంట్తో ఈ ఘనత సాధించాడు. యజ్ఞేశ్వర్ 1నుండి10వ తరగతి వరకు జగ్గయ్యపేట చేగు విద్యాలయంలో చదివాడు, ఇంటరుమీడియట్ శ్రీచైతన్య బాలుర కళాశాలలో చదివాడు. తండ్రి డా.వద్దేపల్లి శ్రీనివాసరావు సంస్కృతాంధ్ర పండితుడు స్థానిక శ్రీ లక్ష్యా కళాశాలలో సంస్కృత అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. తాత్వికులు గెంటేల వెంకటరమణ దంపతులు యజ్ఞేశ్వర్ ను అభినందించి ఆశీర్వదించారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ దంపతులు యజ్ఞేశ్వర్ ను అభినందించి సత్కరించారు. తల్లిదండ్రుల అధ్యాపకుల ప్రోత్సాహంతో రమణ గురువుల ఆశీస్సులతో తాను ఈ రాంక్ సాధించానని,భవిష్యత్ లో న్యూరోసర్జన్ గా ప్రజలకు సేవలందిస్తాని యజ్ఞేశ్వర్ చెప్పాడు.ఈ సంవత్సరం మే 4వ తేదీన నిర్వహించిన నీట్ పరీక్షలో సుమారు 21లక్షలమంది పాల్గొన్నారు.తమ కుమారుడు ర్యాంక్ సాధించడం పట్ల తల్లిదండ్రులు భువనేశ్వరి శ్రీనివాసరావు దంపతులు హర్షం వెలిబుచ్చారు. పలువురు అభినందించారు.

# పెళ్లి కుమారుని ఆశీర్వదించిన మొండితోక జగన్మోహనరావు.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం శ్రీకరం కళ్యాణ మండపం లో తన మిత్రుడు షేక్ తాజుద్దీన్ కుమార్తె వివాహ కార్యక్రమానికి, నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మిత్రులతో కలసి హాజరై పెళ్లి కుమారున్ని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.



# నీట్ పరీక్ష లో విన్నర్ కొల్లూరు శ్రీ లక్ష్మీ కి అభినందన

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
నిన్న ప్రకటించిన నీట్ ఎగ్జామ్ లో నందిగామకు చెందిన కొల్లూరు వెంకటేశ్వరరావు కుమార్తె కొల్లూరు శ్రీలక్ష్మి కి 412 ర్యాంక్ వచ్చిన సందర్భంగా రావ్ స్టార్స్ సభ్యులు కొల్లూరు వారింటికి వెళ్లి శ్రీలక్ష్మిని అభినందించడం జరిగినది.రావ్ స్టార్స్ సభ్యులు రాఘవేంద్ర, సాయి, సతీష్, గని, వెంకటేశ్వరరావు, వీరబాబు, సతీష్, ప్రకాష్ ,వైయస్ బాబు, నరేష్ ,మోహన్, శర్మ, ఆంజనేయులు పాల్గొన్నారు

# ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని అమలు చేశాం..

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం నాడు నందిగామ పట్టణం రైతుపేట నందు మరియమ్మ కుటుంబంలో ఆరుగురికి తల్లికి వందనం అందించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందని ఈ సందర్భంగా మరియమ్మను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం, మాజీ మంత్రి తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావు, శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య, ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.తల్లులు ఖాతాలో కి ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు డబ్బులు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది. ప్రతి ఒక్క పిల్లవాడికి 15 వేల రూపాయలు చొప్పున అందజేశాం. నందిగామ పట్టణంలో ఒకే కుటుంబానికి చెందిన మరియమ్మ కుటుంబంలో ఆరుగురికి తల్లికి వందనం అందజేశాం. ఈ ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుంది సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు.విద్యార్థులు తల్లిదండ్రుల ఖాతాలో డబ్బులు పడటంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టింది. వైసీపీ పాలనలో అబద్ధపు హామీలు ఇచ్చి కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడిని అందించారు. కూటమి పాలన లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం వర్తించింది..

# ప్రియురాలని హత్య చేసిన కేసులో నిందితుడు అరెస్ట్

## వివరాలు వెల్లడించిన ఎస్పీ వి.రత్న

**శ్రీ సత్యసాయి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం విలేకరుల సమావేశంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తో కలిసి జిల్లా ఎస్పీ వి.రత్న కేసు వివరాలను వెల్లడించారు. ప్రియురాలు మరొకరితో చనువుగా ఉంటూ నిత్యం ఫోన్లో మాట్లాడుతుందని అనుమానం పెంచుకున్న ప్రియుడు,ఎలాగైనా ఆమెను చంపాలని నిర్ణయించుకొని ఆమెను కడతేర్చాడన్నారు.ఈ కేసులో ఆమె ప్రియుడైన, ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఐపీఎస్ తెలిపారు

### కేసు వివరాలు

గాండ్లపెంట మండలం సాదులవాండ్లపల్లికి చెందిన ఆంజినేయులు, సరస్వతి (35) దంపతులు భర్తతో విభేదాలు రావడంతో కోర్టులో విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఆమె తన ఇద్దరు కుమా రులను తీసుకుని ఎనిమిదేళ్ల కిందట తలుపులకు వచ్చేసింది.బలిజపేటలో నివాసముంటూ కూలి పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తోందనీ ఈ క్రమంలో స్థానికంగా ఉండే బేల్దారి సికిందర్ తో పరిచయం ఏర్పడిందన్నారు.అదికాస్తా వారిద్దరి మధ్య సహజీవనానికి దారితీసింది. ముద్దాయి బేల్దారి పని చేసుకుంటూ



భార్యతోపాటు, సరస్వతితో సహజీవనం కొనసాగించేవాడని, గొడవపడి నైలాన్ దారంతో గొంతుకు బిగించి ఊపిరాడకుండా చంపేశాడన్నారు. నెలన్నర దాటిన తల్లి జాడ కనిపించకపోవడంతో పెద్దకు మారుడు తలుపుల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ హత్య కేసు పై జిల్లా ఎస్పీ సీరియస్ గా తీసుకొని విచారణ చేపట్టి నిందితున్ని అరెస్టు చేయాలని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ కి ఆదేశించారన్నారు.ఆదిశగా విచారణ చేపట్టిన పోలీసులు అనుమానితునిగా ఉన్న సికిందర్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ముద్దాయి రాజంపేట వద్ద ఉన్నారన్న సమాచారం రావడంతో, పోలీసులు ముద్దాయిని అరెస్ట్ చేసేందుకు వెళ్ళగా, ఈ విషయం పసిగట్టిన ముద్దాయి నేరం అంగీకరించి, వెంటనే తలుపుల తహశీల్దార్ ఎదుట లొంగిపోవడం జరిగిందన్నారు. ముద్దాయి ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం, రికార్డు చేసిన తహశీల్దార్ తలుపుల ఎస్ఐకి ఈ కేసుకు సంబంధించిన వివరాలు ముద్దాయిని అప్పగించారు. ప్రియురాలైన సరస్వతిని ఎలా చంపారు అన్న కోణంలో విచారణ చేపట్టారు. ముద్దాయి తన నేరాన్ని అంగీకరిస్తూ సరస్వతిని నూలు తాడుతో మెడకు బిగించి హత్య చేయడం జరిగిందన్నారు. అనంతరం శవాన్ని తన మోటార్ బైక్ పై మూట కట్టుకొని తలుపుల గండి రోడ్డు సమీపంలో గల జమ్ముగడ్డివంక వద్ద గడ్డ కింద పూడ్చివేసినట్లు ముద్దాయి ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. హత్యకు ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు ముద్దాయిని అరెస్టు చేసినట్లు ఎస్పీ గారు వెల్లడించారు.మహిళలు బాలికల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అడ్డుకట్ట వేయడానికి ప్రతి పాఠశాలలు, కళాశాలలతో పాటు హాస్టల్లో స్వీయ రక్షణ శిక్షణ( సెల్ఫ్ డిఫెన్స్ ) కోర్సులు అమలు చేయడం జరుగుతుందని వాటి ద్వారా బాలికలు సాహసం నమ్మకం పెంచుకొని తమని రక్షించుకోవాలన్నారు.ఫోక్సో కేసుల్లో బాధితుల వివరాలు వెల్లడించకూడదన్నారు. నేరస్తుల వివరాలను సేకరించడంలో పోలీసులకు సహకరించిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచడంతో పాటు, వారికి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. నేర నియంత్రణ పట్ల అవగాహన కల్పించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సి ఉందని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ , తలుపులు ఎస్సై నర్సింహులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్రా వాసు మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో శ్రీరాం రాజగోపాల్...



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**విజయవాడ గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నూతనంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా నర్రా వాసు ని నియమించిన సందర్భంగా ఆదివారం సాయంత్రం వాసు పదవీ బాధ్యత స్వీకరణ మరియు ప్రమాణ స్వీకార మహెూత్సవంలో సహచర ఎమ్మెల్యేలతో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ.

## “వైయస్ జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం” పుస్తకావిష్కరణ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై “వైయస్ జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం” పుస్తకం ను ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగాMLC డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఏడాది కాలంగా కూటమి చేసిన మోసలకు ప్రతి ఫలంగా ఈ పుస్తకం అంకితం చేస్తున్నాం. ప్రతి కార్యాలయాల్లో జగన్ ప్రభుత్వం మేనిఫెస్టో ని పెట్టింది. కూటమి మాత్రం రాష్ట్రం అంతా ఓ రెడ్ బుక్ రాజ్యాంగం, అవినీతి, 153 హామీలు ఊసే లేదు. ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల ఓ నిజమైన నాయకుని కి ఓ మోసగానికి వైత్యాసం లా ఈ పుస్తకం ఉంటుంది. జగన్ ప్రభుత్వం నుంచి అన్ని కాపీ కొట్టిన పథకాలే అన్ని. అమ్మవడి వైసీపీ ప్రభుత్వం లో ఒక్కరోజు లోనే ఇచ్చాము అదే కూటమి నెల రోజులు జప్యం. పోలీస్ లను అడ్డం పెట్టుకునే పాలనా కూటమికి అదే వైసీపీ ది సంక్షేమ పాలనా చేసిన ప్రతి పని యాదాడిలో చేసాం. ఏడాది మొత్తం అబద్దలతో గడిపారు. సంవత్సరంలో లక్ష అరవై వేల కోట్లు అప్పుల నగదు ఏమయ్యాయి. ఏడాది చెత్తపాలనపై ప్రజల్లో చర్చ జరగాలి అ దిశగా నిత్యం ప్రజల్లో ఉంటాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లు ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## దళితుల స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

**-కంపచెట్లు తొలగించి గుంతలు దిగని స్మశానంలో మట్టిని తొలిచండి**

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న డిమాండ్**



**ఓర్వకల్లు జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)** ఈరోజు సిపిఎం పార్టీ ఓర్వకల్ సెంటర్ శాఖ సమావేశం ప్రజాసంఘాల కార్యాలయంలో శాఖ సమావేశం ప్రజాసంఘాల కార్యాలయంలో శాఖ సహాయ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న శాఖ కార్యదర్శి మద్దిలేటి శాఖ సభ్యులు కృష్ణుడు మద్దిలేటి అన్నయ్యలు చిన్న మాదన్న పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ మండలంలో దళితుల స్మశాన వాటికలో అనేక సమస్యలు నెలకొల్నాయని వాటిని పరిష్కరించడంలో గ్రామపంచాయతీ అధికారులు చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు పాలకొల్లు మీదేముల బైరాపురం ఇతర గ్రామాల్లో స్మశాన వాటికలో బండ ఉండడంతో శవాలను పూడ్చడం కోసం కొంత దిగడం లేదని మరియు మండలంలో అన్ని గ్రామాల్లో స్మశానాల నిండా విపరీతంగా పిచ్చి మొక్కలు కంపచెట్లు ఉన్నాయని వీటివల్ల సుశనాలను తీసుకపోవడం కోసం నానా తండాలు పెడుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా గ్రామపంచాయతీలు అధికారులు స్పందించి గ్రామాల్లో స్మశానవాటికల్లో ఉన్న సమస్యలు పరిష్కరించి ముళ్ళపదలను తొలగించి బండరాయి ఉన్న స్మశానంలో మట్టిని తొలి గుంతలు దిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

## నన్నూరు హై స్కూల్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**ఓర్వకల్ జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2006-2007 సంవత్సరం లో చదువుకున్న విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం జరిగింది అలాగే విద్యార్థులు విద్యార్థులను లు ఒకరికి ఒకరు పరిచయాలు చేసుకొని ఇప్పుడు ఏ ఏ వృత్తుల వృత్తుల లో కొనసాగుతున్నారు ఆనాటి చదువుకున్న తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని అలాగే ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రీనివాసులు శివ చాంద్ బాషా ఆంజనేయులు పురుషోత్తం పుల్లన్న రఫీ మహేష్ వినోద్ పాల్గొన్నారు

## గాయని మంగ్లీ పై అసత్య ప్రచారం ఆపాలి: కైలాష్ నాయక్



**కర్నూ లు ప్రతినిధి జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**గిరిజనుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కైలాష్ నాయక్ కర్నూలులో అన్నారు. కర్నూలులోని లంబాడి హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో గిరిజన బాలికపై అమానుషంగా గర్భం వచ్చేంత వరకు అత్యాచారం చేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజనుల సమస్యలు వాటి పరిష్కారాలపై జూలై 1వ తేదీన ఢిల్లీలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గాయని మంగ్లీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్, పోలీసు అధికారులు దాడులు చేయడం సరికాదన్నారు. ఎవరైతే యూట్యూబ్ లో మంగ్లీ విడియోలు అప్ లోడ్ చేశారో వారి పై చర్యలు తీసుకోవాలని కైలాష్ నాయక్ కోరారు. వెంటనే యూట్యూబ్ లో మంగ్లీ పుట్టినరోజు విడియోలు డిలీట్ చేయాలని కోరారు.

# తరాలకు వారధులై. భవిష్యత్తుకు నిర్మాతలై

## - వృద్ధుల అనుభవం వెలకట్టలేని అమూల్య సంపద

- వారికి ఆత్మీయతను పంచి గౌరవంగా జీవించేలా ఊతమిద్దాం
- వయోవృద్ధుల హక్కుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నాం
- జిల్లాలో వినూత్నంగా టైమ్ బ్యాంక్ విధానం అమలుకు చర్యలు
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి సీనియర్ సిటిజన్స్ తోడ్పాటునందించాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)** తరాలకు వారధులుగా. భవిష్యత్తుకు నిర్మాతలుగా ఉన్న వయోవృద్ధులకు ఆత్మీయతను పంచి సమాజంలో గౌరవంగా జీవించేలా ప్రతిఒక్కరూ సహానుభూతితో వ్యవహరించాలని, నైతిక విలువల పరంపర కొనసాగేలా చూడాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. ప్రపంచ వృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినం సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని మాట్లాడారు. వయోవృద్ధుల హక్కుల పరిరక్షణకు డివిజనల్, జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతోందని. ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. వృద్ధుల అనుభవం వెలకట్టలేని అమూల్య సంపద అని. వారిని మనం ఇప్పుడు ఎలా చూస్తామో భవిష్యత్తులో మన పిల్లలు మనల్ని అలానే చూస్తారన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. వృద్ధులు ఆరోగ్యంగా, సుసంపన్నంగా, ఆనందంగా ఉన్నప్పుడే స్వర్ణాంధ్ర సాకారమవుతుందన్నారు. స్విట్జర్లాండ్ తరహాలో వృద్ధులకు సేవ చేసి క్రెడిట్స్ పోగేసుకొని అవసరమైనప్పుడు తిరిగి ఉపయోగించుకునే టైమ్ బ్యాంక్ విధానాన్ని జిల్లాలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. సీనియర్ సిటిజన్స్ అనుభవజ్ఞులైన యువతీ యువకులని. న్యూక్లియర్ కుటుంబాల నేపథ్యంలో చిన్నారులు, విద్యార్థులకు సీనియర్ సిటిజన్స్‌తో ఇంటరాక్షన్ సెషన్స్ నిర్వహించే విషయమై ఆలోచిస్తున్నామని, వయోవృద్ధులు చెప్పే చిన్న పాఠమే జీవితానికి ఓ గొప్ప పాఠమన్నారు. వృద్ధాశ్రమాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు చొరవచూపనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి వయోవృద్ధులు తోడ్పాటునందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డులు పొందేందుకు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్ తరహాలో వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నెలలో ఒకరోజు ప్రత్యేకంగా అర్జీలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సరళ యోగాసనాల ఆచరణ ద్వారా ఆరోగ్యవంతంగా ఉండొచ్చని ఆయన సూచించారు. సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వృద్ధులకు భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేల వృద్ధాప్య పెన్షన్ అందిస్తోందని, జిల్లాలోనూ సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ లక్ష్మీశ నిబద్ధతతో కృషిచేస్తున్నారని అన్నారు. నేరగాళ్లకు, మోసగాళ్లకు మొదటి టార్గెట్ వృద్ధులేనని.. ఈ నేపథ్యంలో సైబర్ మోసాలు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలోనే సమస్యల పరిష్కారమైతే ట్రైబ్యునళ్లను ఆశ్రయించే పరిస్థితి రాదని, మండలస్థాయిలోనూ ప్రత్యేక కమిటీల ఏర్పాటు అంశాన్ని కూడా పరిశీలించాలని కోరారు. వాసవ్య మహిళా మండలి అధ్యక్షులు డా.బి.కీర్తి మాట్లాడుతూ తరాల మధ్య అనుబంధం పెరగాలని. మేక్ ఏ డిఫరెన్స్ తరహాలో సీనియర్ సిటిజన్స్‌తో చిన్నారులు, యువతకు అనుభవ పాఠాలు మంచి మార్పునకు తోడ్పడతాయన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు అటెండెంట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఎన్టీఆర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేమూరు బాబూరావు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.కామరాజు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# తంగిరాల ప్రభాకరరావు విగ్రహావిష్కరణ.

## నందిగామ మాజీ శాసనసభ్యులు దివంగత నేత స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు 11వ వర్ధంతి విగ్రహావిష్కరణ లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు









**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**

మాజీ శాసనసభ్యులు స్వర్గీయ దివంగత తంగిరాల ప్రభాకరరావు 11వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు ఉమ్మడి కృష్ణాజిల్లా కేడిసిసి బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మరియు కూటమి నేతలతో కలిసి నందిగామ పట్టణం రైతుపేట సెంటర్ నందు తంగిరాల ప్రభాకరరావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. పోరాటాల పురిటి గడ్డ అయినా పరిటాల గ్రామంలో 1950వ సంవత్సరం మే1న షద్రక్ సుందరమ్మ దంపతులకు నాన్న 9వ సంతానంగా జన్మించారు మొత్తం పదిమంది సంతానం నాన్న చిన్ననాటి నుంచి కూడా లాయర్ కావాలని చాలా ఉన్నతంగా ఉండాలని అనునిత్యం పరితపించేవారు, ఆనాటి పరిస్థితుల దృష్ట్యా చాలామంది నాన్న ఉన్నత ఆలోచనలను హాస్యాస్పదంగా తీసుకునే వారు. వృత్తి రీత్యా తాత చెప్పులు కుట్టేవారు. ఇంతింతై వటుదింతై అన్న చందంగా నాన్న లాయర్ విద్యను అభ్యసించి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపీపీగా, జడ్పీటీసీగా, ఎమ్మెల్యేగా నందిగామ నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలు నాకన్నా మీకే ఎక్కువ సుపరిచితం. నాన్న కుటుంబ సభ్యుల కన్నా ఎక్కువగా ప్రజాక్షేత్రంలో ప్రజలతోనే మమేకమై ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. పేద విద్యార్థులు ఎక్కడ కనిపించినా చదువుకోవాలి చదువుకోండి అంటూ జేబులో ఎంత డబ్బు ఉన్న వారికి ఇచ్చేవారు లేదా ఆయన వద్ద లేకున్నా పక్క వారి వద్ద తీసుకుని పేద విద్యార్థులకు ఇచ్చేవారు. నాన్న ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉన్న ప్రజా సమస్యలపై గళం విప్పి ఆయన స్వరం వినిపించేవారు. నాన్న చనిపోయే నాటికి మాకు ఐదు లక్షల అప్పు ఉంది నాన్న హఠాన్మరణంతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన నన్ను మీ తోబుట్టువు, ఆడపడుచులా ఆదరించి ముందుండి నడిపించారు. 2019-24 లో రాక్షస పాలనలో ఎన్నో ఆటంకాలు ఇబ్బందులకు గురిచేసిన ఎదుర్కొని నిలబడ్డాం ఆనాటి కీచకులు నాన్న పేరును రూపుమాపాలని అభివృద్ధి అనే ముసుగులో నాన్న విగ్రహాన్ని మున్సిపల్ టాయిలెట్స్ వద్ద పడేశారు. నాతో పాటు మీరు కూడా మేము సైతం అంటూ న్యాయపోరాటాలు చేసాం నిలబడ్డాం నాన్న విగ్రహాన్ని కాపాడుకుంటూ వచ్చాం. 2024లో దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుతూ రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమిని రాష్ట్రమంతట భారీ మెజారిటీలతో గెలిపించగా నందిగామ నియోజకవర్గం నుంచి 27,395 ఓట్ల అత్యంత భారీ మెజారిటీతో గెలిపించి నియోజకవర్గ ప్రజలు మళ్ళీ నన్ను అసెంబ్లీకి పంపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, పితృ సమానులు నారా చంద్రబాబునాయుడు మా కుటుంబంపై ఆయనకున్న విధేయత, గౌరవంతో నన్ను ప్రభుత్వ విప్ గా నియమించడం జరిగినది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి మా కుటుంబం ఆజన్మాంతం రుణపడి ఉంటాము. మీ అందరి సహకారం సమిష్టి కృషితో ఈరోజు ప్రభుత్వ విప్ గా ఎమ్మెల్యేగా మీ ముందు నిలబడ్డాను. గత వైసిపి పాలకుల దుర్మార్గపు చర్యలను శాశ్వతముగా మట్టుపెట్టి నాన్న విగ్రహాన్ని నందిగామ పట్టణం రైతుపేట సెంటర్ నందు నందిగామ నియోజకవర్గ దేవుడు దేవినేని వెంకటరమణ విగ్రహం పక్కనే ఆవిష్కరణ చేసుకోవడం చాలా సంతోషం. ఇంతటి బృహత్కర కార్యక్రమానికి తోడ్పాటునిచ్చి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల కూటమి నేతలు కార్యకర్తలు, అభిమానులు పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# తన కుటుంబ త్యాగానికి చిహ్నం నాన్న

## :-నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి(కవి).

**పాములపాడు జూన్ 15 రిపబ్లిక్ న్యూస్:-**

-తన కుటుంబ త్యాగానికి చిహ్నం నాన్న. నాన్న చేయి పట్టుకో

- నడక బాగా నేర్చుకో కొండంత ప్రేమ ఉన్న
- ఆయన మనసు తెలుసుకో అహర్నిశలు శ్రమించే
- ఆయన హస్తాలు చూడు నాన్నను మించినోడు
- ఈ జగతిలోనే లేడు బాధ్యతల్ని మోసుకొని
- కష్టాలన్నీ దాచుకొని -మన బంగారు భవితకై
- కొవ్వత్తి లాగా మనకై - ఆయన జీవితం కరిగిపోవును.
- నాన్న లాంటి మహాత్మున్ని - అర్థం చేసుకొనుటకు
- ఈ జీవితం చాలదు-ఆయన ఋణమెప్పుడు తీరదు.

కనుక నాన్న మనసు వెన్న అని తెలుసుకొని భార్యా, పిల్లలు ఇబ్బంది పెట్టకుండా ఉన్నదాంట్లోనే తృప్తిగా సంతోషంగా జీవించాలని కోరుకుంటూ అందరికీ పేరుపేరునా నాన్నల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



# దేశ సమైక్యతను దెబ్బతీస్తున్న మోడీ విధానాలు

**రాజ్యాంగ రక్షణకు అట్టడుగు వర్గాలు ఐక్యం కావాలి -కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 రిపబ్లిక్ న్యూస్**
మతవిద్వేషాలే లక్ష్యంగా పెట్టుకొని కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ దేశ సమైక్యత సమగ్రతలకు విఘాతం కలిగిస్తుందని భారతదేశ ప్రజలందరి గుండెకాయ లాంటి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని రాజ్యాంగ రక్షణ కోసం అట్టడుగు వర్గాలు ఐక్యం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు ఆదివారం సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్ లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కెవిపిఎస్ సంగారెడ్డి జిల్లా స్థాయి శిక్షణ తరగతులలో ఆయన కులం మతం వర్గ దృక్పథం అనే అంశంపై క్లాస్ బోధించారు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు ఆయన మాట్లాడుతూ మార్క్స్ పూలే అంబేద్కర్ స్ఫూర్తితో శ్రామిక వర్గఐక్యతను సాధించాలని తద్వారా కుల నిర్మూలన జరుగుతుందన్నారు మోడీ పాలనలో దేశంలో సామాజిక న్యాయంపై ప్రభుత్వ రంగ సంస్థలపై తీవ్రమైన దాడులు కొన సాగిస్తోందన్నారు. దళిత జనాభా ప్రకారం సబ్ ప్లాన్ నిధులను కేంద్ర బడ్జెట్ లో కేటాయించకుండా మోసం చేస్తుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ రిజర్వేషన్లపై కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ద్దాడిచేస్తుందని విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు .









ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ రంగ సంస్థలకు అప్పజెప్పుతుందన్నారు. ప్రైవేట్ రంగ సంస్థలలో రిజర్వేషన్ లు అమలు చేయకపోవడంతో రాజ్యాంగ హక్కులను దళితులు , బలహీన వర్గాలు పొందలేక పోతున్నారని అన్నారు. బిజెపి పాలనలో ప్రతి రోజు ఆరుగురు దళిత మహిళలు అత్యాచారానికి గురువుతున్నారని అన్నారు వీటిని నియంత్రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. దళితులపై అత్యధికంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే దాడులు కొనసాగుతున్నాయని అన్నారు. మోడీ మనువాద విధానాలపై రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం సమరశీల పోరాటాలు కొనసాగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించి ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయల అంబేద్కర్ అభయ హస్తం ప్రకటించి అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూరాజీవ్ యువ వికాస్ ద్వారా ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి రుణాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వివిధ షరతులను పెట్టి రాజీవ్ వికాస్ పథకానికి అనర్హులుగా ప్రకటిస్తే లబ్ధిదారులతో కెవిపిఎస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని తెలిపారు.విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీలకు 25 శాతం ఉచిత ప్రవేశాన్ని కల్పించే విధంగా ప్రభుత్వం నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మద్దూరి శివకుమార్, సుభాష్ కొతారి నరసింహులు మల్లేష్, గణపతి, రాజు దాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరస్‌గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ జయశ్రీ మృతిపై
# ఎమ్మార్పీఎస్ బృందం ఆగ్రహం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**జూన్ 16 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ ఎమ్మార్పీఎస్ జిల్లా బృందం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రతినిధి బృందం కరస్‌గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించింది. ఇటీవల జరిగిన గర్భిణీ మహిళ జయశ్రీ మరణం గురించి సమగ్ర సమాచారం సేకరించింది. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి వేదనను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగాఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ,
“ప్రసూతి సమయంలో సరైన వైద్య సేవలు అందకుండా, ఆసుపత్రి వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే జయశ్రీ ప్రాణాలు



కోల్పోయారు. ఇది కేవలం వైద్య తప్పిదమే కాకుండా, వ్యవస్థాపిత అసమర్థతకు నిదర్శనం,” అని అన్నారు.

**ఎమ్మార్పీఎస్ బృందం ప్రభుత్వానికి పెడుతున్న డిమాండ్లు:**

1. జయశ్రీ మృతి పై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి.
2. బాధ్యులైన వైద్య సిబ్బందిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి.
3. బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.
4. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి.
5. ప్రతి గర్భిణీకి ప్రోటోకాల్ ప్రకారం వైద్యం అందించేలా సమగ్ర విధానం రూపొందించాలి.

ఇంకా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ స్పష్టం చేస్తోంది. లేదంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమ బాట పట్టే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను
## అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంశంకరంపేట్ మండల కేంద్ర పరిధిలోని బాయికడి పద్మయ్య ఫంక్షన్ హాల్ లో ఈరోజు శంకరంపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చలానే ఉద్దేశం తో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , ఎమ్మెల్యే మాట్లాడుతూ..
పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు గత ప్రభుత్వ 10 ఏండ్ల





పాలనలో శంకరంపేట్ మండల పరిధిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదన్నారు
మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్లను నిర్మాణాలు చేపట్టాలని పూర్తి చేయాలని నిర్మాణ దశను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తున్నారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేద మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల ఎంపీడీవో,మండల హౌసింగ్ అధికారులు,మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మదనపల్లెలో 6 మంది అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్..

**మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్)జూన్ 15**
మదనపల్లె, కురబలకోట మండలాల్లో తాళం వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన మదనపల్లి డీఎస్పీ ఎస్.మహేంద్ర గారు.శనివారం సాయంత్రం మదనపల్లెలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 14న కురబలకోట మండలం చేనేతనగర్ బస్‌స్టాప్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి సుమారు మొత్తం ?20 లక్షల విలువైన 150 గ్రాముల బంగారు ఆభరణాలు, 762 గ్రాముల వెండి, మరియు ?5.28 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు తెలిపారు.



**అరెస్టైన నిందితులు:**

1. మౌలాలి అలియాస్ బాబు (52) %-% మదనపల్లి టిఎన్ఆర్ కాలనీ
2. శంకర్ (48) %-% చింతామణి, కర్ణాటక
3. నరసింహులు (45) %-% నంది రెడ్డి గారి పల్లి, కురబలకోట
4. నవీన్ కుమార్ (30) %-% బొమ్మనచెరువు పాకాల వారి పల్లి, మదనపల్లి
5. అనంత విశ్వనాథరెడ్డి (65) %-% చింతమకులపల్లి, కురబలకోట
6. నిరుగట్టి రమేష్ (44) %-% మామడుగు, గంగవరం మండలం

ఈ ముఠా పగటి పూట తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలు చేస్తూ వస్తోందని వివరించారు.అలాగే పోలీసు బృందం పని ప్రశంసనీయమని పేర్కొంటూ, నిందితులను పట్టుకున్న మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ, క్రైమ్ సీఐ చంద్రశేఖర్, ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్, మరియు క్రైమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు నరసింహులు, శంకర , పోలీస్ కానిస్టేబుళు ృ రాఘవరెడ్డి, శివ, దొరబాబు, శంకరయ్య, చలపతి, మరియు ముదివీడు పోలీస్ స్టేషన్ సిబ్బంది సుధాకర్ ,రెడ్డి శేఖర్, సిద్దేశ్వర, వెంకటేష్, శ్రీనివాసులు, ప్రేమ్ కుమార్, హరి , కె. శ్రీనివాసులు ను డీఎస్పీ గారు అభినందించి, ప్రోత్సహిస్తూ రివార్డుల కోసం సిఫార్స్ చేయడం జరిగింది.

# ప్రమాదశవాత్తు విద్యుత్ షాక్ తగిలి ఆవు మృతి

**తాండూరు 15 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దేముల్ మండల పరిధిలోని ఎర్రగడ్డ తాండ (ఆత్కూర్ తాండ ) లో ఓ వ్యవసాయ పొలంలోని బోరు వద్ద నీరు త్రాగడానికి వెళ్లిన మూగ జీవి ప్రమాదశవాత్తు విద్యుత్ షాక్ తగిలి మృత్యు చెందింది.శనివారం శాంతా బాయి అను పశువుల కాపరి రోజు మాదిరి పశులను మెతకు తీసుకెళ్లిన క్రమంలో తిరిగి గ్రామానికి వస్తున్న దారిలో వ్యవసాయ బోరు వద్ద నీరు త్రాగడానికి వెళ్లిన ఆవు ట్రాన్సపార్మర్ ను తగిలి అక్కడే మృతి చెందింది. రైతు ను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారుద



# నిన్న రాత్రి కలేర్ మాజీ జడ్పీటీసీ స్వప్న గుండు మోహన్ స్వగృహంలో చిరుత సంచారం

**యోగక్షేమలు అడిగిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ,**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామంలో గుండు మోహన్ గారి స్వగృహంలో మోహన్ స్వగృహంలో చిరుత సంచార విషయం లో భయభ్రాంతులకు గురైన విషయం తెలుసుకొని యోగక్షేమలు అడిగిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ స్వప్న గుండు మోహన్ గారి స్వగృహం బీబీపేట్ లో నిన్న చిరుత సంచరిస్తుంటే భయభ్రాంతులకు గురైన విషయం తెలుసుకొని వారి స్వగృహం కీ పోయి ధైర్యం గా ఉండాలని చేపిన,చంద్రశేఖర్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైన భూనిర్వశిస్తులతో సమావేశమైన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి,వారితో పాటు మాజీ ఎంపీపీ సత్యనారాయణ. సాయిలు ఎస్సీ సెల్ మండలం అధ్యక్షులు. సంతోష్ రెడ్డి. ప్రవీణ్ రెడ్డి చిన్న.అర్జున్.బీ రాజు.దయానంద్ తదితరులు గ్రామ నేతలు రైతు లు పాల్గొన్నారు



# తల్లితండ్రి కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ధర్మారం జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కటికనపల్లి గ్రామంలో నిరుపేదస్తుడైన చెవుల మద్ది రాయలింగు 7 రోజుల క్రితం అకాల మృతి చెందగా మృతుని భార్య నర్సవ్వ ఇంతక ముందే మృతి చెందింది వీరి ఇద్దరికీ కొడుకు కూతురు ఉన్నారు, కొలుముల దామోదర్ యాదవ్ 5000 పంపారు ఈ కార్యక్రమంలో ఇంచర్జి వేల్పుల నాగరాజు,ఆవుల .మహేష్, పొన్నం కృష్ణ, జంగిలి రాజయ్య,చెపురి శేఖర్,పాలమాకుల సందీప్ రెడ్డి,బోనగిరి పెద్దలు,ముల్కల చందు ,లింగంపల్లి నారాయణ,%ణతీ% ప్రభాకర్ చెవులమద్ది రమేష్,తదితరులు పాల్గొన్నారు,

# వివాహ వేడుకల్లో పాల్గొన్న బి.ఆర్ .ఎస్ .మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకంగ్టి మండలం రాసోల్ గ్రామానికి చెందిన మారుతి గారి కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి లి వారితోపాటు కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్ సాయిలు, కృష్ణ, మాధవరావు పటేల్, గుండన్న తదితరులు ఉన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు సాధాక్ అలీ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 16 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు సాధాక్ అలీ గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు తుర్కాపల్లి తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్,మాజీ ఆత్మ డైరెక్టర్ ఆరేటి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు వింజమూరి భూమన్న, హన్మగౌడ్,మంగలి సంతోష్,ఊరటి పండరి,ఉరటి సాయిలు,విట్టల్ గౌడ్,బాల్ రెడ్డి,యెల్లా గౌడ్,మల్లా గౌడ్,సుధాకర్, తోట్ల రమెష్, జ్ఞానేష్వర్,గోవిందు తుకారామ్,చింటు నరేష్,కిషోర్ గౌడ్ తదీతరులు ఉన్నారు.



# డీసీఎంఎస్ ఛైర్మన్ గా వై.నాగేశ్వర రావు యాదవ్

# ప్రమాణ స్వీకారం

## హాజరైన రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్ , బీసీ జనార్ధన్ రెడ్డి





**నంద్యాల..జూన్ 15(రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ నూతన ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన ఛైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ కి మంత్రులు ఎన్.ఎమ్.డి.ఫరూక్,బీసీ. జనార్ధన్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.
ఇటీవల కర్నూల్ డి.సి.సి.బి. ఛైర్మన్గా ఎన్నికైన శ్రీ విష్ణువర్ధన్ రెడ్డికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సభలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు మంత్రులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన పాలన రాక్షస పాలనగా అభివర్ణించారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా అన్ని హామీలను ఒక్కోటిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్నారని అదేవిధంగా గత ప్రభుత్వంలో ఒక విద్యార్థికి మాత్రమే డబ్బులు వేసారని కానీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది విద్యార్థులు ఒక ఇంట్లో చదువుతూ ఉంటే అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలలో డబ్బులు జమ చేశారని ఈ సందర్భంగా తల్లులందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రానున్న రోజుల్లో రైతులకు కూడా ఇచ్చిన హామీ ప్రకారం వారి అకౌంట్లో కూడా నిధులు జమ చేస్తారని,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా అమలు పరుస్తారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి తీసుకునే పోయే విధంగా అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నారన్నారు.
ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, కేడీసీసీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి , కర్నూల్ జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి , నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ , విత్తనావృద్ధి సంస్థ ఛైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్. , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రగతికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలియజేశారు.డీసీఎంఎస్ ఛైర్మన్ పదవి బీసీ వర్గానికి చెందిన నాగేశ్వర్ యాదవ్ కి దక్కడం, తెలుగుదేశం పార్టీ బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.పార్టీకి అంకితమై సేవలందించిన నాయకులకు, కార్యకర్తలకు మరిన్ని పదవులు కల్పించనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులను తయారు చేసే పరిశ్రమ" అని ఆయన పేర్కొంటూ వై. నాగేశ్వర్ యాదవ్ యువకుడిగా ఉన్న సమయం నుండి పార్టీకి అంకితంగా పనిచేసి, ప్రజలతో ఉన్న బంధాన్ని కొనసాగిస్తూ ఈ పదవికి అర్హత సాధించారని కొనియాడారు. అదేవిధంగా రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నూతన ఛైర్మన్ కృషి చెయ్యాలని ఈ సందర్భంగా వారికీ సూచించారు. అనంతరం వై నాగేశ్వరరావు యాదవ్ డీసీఎంఎస్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు







# ఆళ్లగడ్డలో పలు పోలీసులు స్టేషన్లలో

# కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు

**చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ**

**సరైన పత్రాలు లేని 20 మోటార్ సైకిళ్ళు,అక్రమ మద్యం 30 డిపిఎల్ బాటిళ్లు స్వాధీనం**

**శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక -ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్**



**నంద్యాల క్రైం, జూన్ 15, (రిపబ్లిక్ న్యూస్):** ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లోని మూడు పోలీస్ స్టేషన్ ల పరిధిలోని పోలీస్ అధికారులు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి నేటి తెల్లవారుజామున నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఆదివారం సిఏఎస్ఓ (కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్) ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. కోయిలకుంట్ల పోలీస్ స్టేషన్ %-% కంపమల (ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామం), అనధికార బెల్ట్ షాపుల నుండి 30 డిపిఎల్ స్వాధీనం, రుద్రవరం పోలీస్ స్టేషన్ %-% పెద్ద కంబలూరు గ్రామం, సరైన పత్రాలు లేని 9 మోటార్ సైకిళ్ళు స్వాధీనం, కొలిమిగుంట్ల పోలీస్ స్టేషన్ %-% తుమ్మలపెంట, సరైన పత్రాలు లేని 11 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకుని, ఈ మూడు గ్రామాల్లో రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి నివాసాలలో తనిఖీలు నిర్వహించబడ్డాయి. ప్రజల భద్రత కోసం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ ఆపరేషన్లు చేపట్టబడ్డాయి. అనంతరం కార్డెన్ అండ్ సర్చ్ చేసిన గ్రామాలలోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు మొదలగు వాటిపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పోలీస్ అధికారులు అవగాహన కల్పించడం జరిగింది.

# డ్రోన్ కెమెరాల సహాయంతో

# చెక్ పెడుతున్న ఆత్మకూరు పోలీసులు

**డ్రోన్ కెమెరాల సహాయంతో పేకాట వస్తావరాలపై దాడి 9 మంది అరెస్ట్**

**రూ.17,320/- స్వాధీనం -ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము**



**నంద్యాల క్రైం, జూన్ 15 (రిపబ్లిక్ న్యూస్):** వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం ఆత్మకూరు పోలీసులు నిఘా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో ఆత్మకూర్ టౌన్ పరిసర ప్రాంతాలలో చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాల నియంత్రణలో భాగంగా డ్రోన్ కెమెరాలతో పరిశీలిస్తున్న సమయంలో ఆత్మకూరు నుండి శ్రీశైలం వెళ్ళు దారిలో రోడ్డు నుండి చాలా దూరంలో ఒక చెట్టు కింద కూర్చొని ఉండగా ఇన్స్పెక్టర్ తన సిబ్బంది సహాయంతో డ్రోన్ కెమెరాలతో తనిఖీలు నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు గుంపులుగా ఉండడం గమనించిన ఇన్స్పెక్టర్ తమ సిబ్బంది సహాయంతో అక్కడికి చేరుకొనగా అక్కడ పేకాట ఆడుతున్న కొంతమంది వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా 09 మందిని పట్టుకొని అరెస్టు చేసి వారి వద్ద నుండి 17,320/- రూపాయలను చట్ట ప్రకారం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఆత్మకూరు టౌన్, పరిసర ప్రాంతాలలో నిరంతరం డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం జరుగుతుందని ఎవరైనా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, జూన్ 15, రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో నేటి ఉ.9:30 గం.లకు ప్రారంభం కావాల్సిన పిజిఆర్ఎస్ కార్యక్రమం ఉ.10:30 గం.లకు మార్పు చేశామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు దరఖాస్తుల ప్రస్తుత సమాచారాన్ని **meekosam.ap.gov.in/** వెబ్సైట్ లో తెలుసుకోవడంతో పాటు తమ అర్జీలను కూడ నమోదు చేసుకోవచ్చున్నారు. అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని... ఉదయం 10-30 గంటలకు అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం

# రాయలసీమ ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుపై వత్తిడి పెంచండి.

**- మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయాలకు మీ స్థాయేంటో తెలిసికోండి**

**- టీడీపీని నమ్ముకున్న కార్యకర్తలకు తప్పకుండా పదవులు వస్తాయి. - మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి**

**నంద్యాల..జూన్ 15(రిపబ్లిక్ న్యూస్)**
రాయలసీమ రైతులకు మేలుజరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని, నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన ( ఐ కానిక్ బ్రిడ్జి ) బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం రాయలసీమ మంత్రులు, ఎం. పి లు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వత్తిడి పెంచి రాయలసీమ శాశ్వత కరువు, వలసల నిర్మూలనకు కృషి చేయాలని, ఇప్పటికే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, తాను పలు మార్లు సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్ళామని, మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయాలు చేయాలనుకునే వారి స్థాయేంటో ముందు తెలుసుకోవాలని నంద్యాల జిల్లా లోని కొందరు టీడీపీ నేతలకు చురకలు అంటిస్తూ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రసంగించారు. ఆదివారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీ లిమిటెడ్ నూతన ఛైర్మన్ గా వై. నాగేశ్వరావు పదవి ప్రమాణ స్వీకార సభలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రసంగించారు.



ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు బి సి జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల సమక్షంలో బైరెడ్డి మాట్లాడుతూ ఒట్టి మాటలు కట్టిపెట్టి, గట్టిమేలు తలపెట్టయ్ అంటూ మహాకవి గురజాడ అప్పారావు కవితను ఉటంకిస్తూ ప్రజా ప్రతినిధులు ఒట్టి మాటలు కాకుండా రాయలసీమ రైతులకు గట్టిమేలు తలపెట్టేందుకు కృషి చేయాలని కోరారు.
రెండు సార్లు ఎమ్మెల్యే గా, ఉమ్మడి కర్నూలు జిల్లాకు రెండు పర్యాయాలు టీడీపీ జిల్లా అధ్యక్షులుగా తాను బాధ్యతగా పనిచేసి ప్రజా సేవలో కొనసాగుతున్నానని, ప్రస్తుతం నంద్యాల ఎంపీగా తన కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి కూడా ప్రజా సేవచేస్తున్నారని అది తెలుగుదేశం పార్టీ వల్లే సాధ్యమైనందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి గుర్తు చేశారు. నంద్యాల జిల్లాలో కొందరు టీడీపీలో భాధ్యతాయుత పదవుల్లో ఉంటూ గ్రూప్ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని, మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయం చేయాలనే వారి స్థాయేంటో ముందు తెలుసుకోవాలని టీడీపీలో గ్రూప్ కట్టేవారికి బైరెడ్డి చురకలు అంటించారు. టీడీపీని నమ్ముకొని ఉన్న వారికీ పదవులు వస్తాయి అన్నవాటికి ఎన్ ఎం డి ఫరూక్ నిదర్శనమని, ఎన్ టీ ఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి నేటి వరకు ఫరూక్ నిజమైన టీడీపీ కార్యకర్తగా ఉండడం వల్లే ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పీకర్ గా, డిప్యూటీ స్పీకర్ గా, పలు మార్లు రాష్ట్ర మంత్రి గా, ప్రస్తుత రాష్ట్ర మంత్రి గా ఫరూక్ ప్రజా సేవ చేయడం జరుగుతుందని బైరెడ్డి వివరించారు. తాను ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు గా ఉన్న సమయంలో వై. నాగేశ్వరయాదవ్ చురుకైన టీడీపీ కార్యకర్త అని పార్టీని నమ్ముకున్నందుకు సీఎం చంద్రబాబు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ లిమిటెడ్ కు అధ్యక్షులుగా నాగేశ్వరయాదవ్ కు అవకాశం ఇచ్చారని, ఈ పదవి రైతుల మేలుకోసం ఉపయోగించాలని బైరెడ్డి నాగేశ్వరయాదవ్ కు సలహా ఇచ్చారు.

# ప్రజా సమస్యలపై వచ్చే వినతులను త్వరితగతిన పరిష్కరించాలని

# అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశం







**బనగానపల్లె, జూన్ 15, రిపబ్లిక్ న్యూస్ ::**
ప్రజల నుంచి వచ్చిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ఉదయం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనపై వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగింది.. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు,
శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com